# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 231, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) సోమవారం - 04 - నవంబర్ - 2024


## హమాస్‌కు దెబ్బ మీద దెబ్బ..
## ఇజ్రాయెల్ దాడుల్లో పొలిటికల్ చీఫ్ హతం





ప్రకటించిన ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్

కసబ్ మృతిని ధ్రువీకరించిన హమాస్

అతడు తమ పొలిటికల్ చీఫ్ కాదని, లోకల్ గ్రూప్ అధికారి మాత్రమేనని స్పష్టీకరణ

## వ్యక్తిగత గోప్యత హక్కు పరిధిలోకి
## వివాహ సంబంధమైన గోప్యత వస్తుందని హైకోర్టు స్పష్టం





భార్యపై భర్త కానీ, భర్తపై భార్య కానీ నిఘా పెట్టకూడదు: మద్రాస్ హైకోర్టు

దంపతుల్లో భార్యకు, అదే విధంగా, భర్తకు వ్యక్తిగత గోప్యత హక్కు ఉంటుంది

ఓ భర్త సమర్పించిన భార్య కాల్ రికార్డ్స్ డాక్యుమెంట్స్‌ను సాక్ష్యంగా పరిగణించేందుకు తిరస్కరించింది

## 200 దాటిన స్పెయిన్ వరద మృతుల సంఖ్య..
## వాలెన్సియాలోనే అత్యధికం




భారీ వర్షాలు, వరదలు ఆ దేశ తూర్పు, దక్షిణ ప్రాంతాన్ని ముంచెత్తాయి

దేశ వ్యాప్తంగా 205 మంది మృత్యువాత పడగా.. అందులో ఒక్క వాలెన్సియా నగరంలోనే 202 మంది మరణించారు

## దక్షిణాది రాష్ట్రాలకు భారీ వర్ష సూచన..
## ఎల్లో అలర్ట్ జారీ




- తమిళనాడు, కేరళ సహా పలు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు
- తమిళనాడులో 19 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ
- వాతావరణ పరిస్థితుల కారణంగా డెంగ్యూ, మలేరియా, లెప్టోస్పిరోసిస్, ఇన్ఫ్లుఎంజా వంటి అంటువ్యాధులు విస్తరిస్తున్నాయి

# బ్రాండ్ ఏపీ అమెరికా టూర్ గ్రాండ్ సక్సెస్

## జైత్రయాత్రలా సాగిన మంత్రి లోకేశ్ పెట్టుబడుల యాత్ర!

పరిశ్రమదారుల్లో విశ్వాసాన్ని నింపిన యువ కెరటం

వారం రోజుల పాటు అమెరికాలో పర్యటించిన మంత్రి లోకేశ్

100కు పైగా దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో మంత్రి వరుస భేటీలు




అమరావతి: రాష్ట్రంలో దారితప్పిన పారిశ్రామిక రంగాన్ని గాడిన పెట్టేందుకు మంత్రి నారా లోకేశ్ చేస్తున్న కృషి పెట్టుబడిదారుల్లో నూతనోత్సాహం నింపుతోంది. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడానికి వారం రోజులపాటు యువనేత లోకేశ్ చేపట్టిన అమెరికా టూర్ జైత్రయాత్రలా సాగింది. వారం రోజుల యాత్రలో మంత్రి లోకేశ్ ఏ దిగ్గజ కంపెనీ వద్దకు వెళ్లినా రెడ్ కార్పెట్ స్వాగతం లభించింది. లోకేశ్‌లో చంద్రబాబు విజన్‌ను చూసిన పారిశ్రామికవేత్తలు బ్రాండ్ ఏపీ మళ్లీ పట్టాలు ఎక్కిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పెట్టుబడులపై మంత్రి లోకేశ్ ప్రతిపాదనలపై పలు దిగ్గజ కంపెనీలు సానుకూల సంకేతాలు ఇచ్చాయి. ప్రస్తుతం ఏపీలో కొలువైన ప్రభుత్వం పనితీరుతో మళ్లీ రాష్ట్రానికి మంచిరోజులు వచ్చాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు. 2025 జనవరిలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఆధ్వర్యంలో దావోస్ లో జరిగే పెట్టుబడుల సమావేశం నాటికి లోకేశ్ చేసిన తొలి ప్రయత్నం సత్ఫలితాలనిచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. పారిశ్రామిక రంగానికి రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆశాకిరణంలా మారారు.

మంత్రి లోకేశ్ ఏం చేశారు?

గతనెల 25వ తేదీన అమెరికా పర్యటనకు వెళ్లిన మంత్రి నారా లోకేశ్ వారం రోజులపాటు 100మందికి పైగా దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో భేటీ అయ్యారు. విజనరీ లీడర్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వాన రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటయ్యాక అమలు చేస్తున్న ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలను వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానించారు. వారం రోజులు అవిశ్రాంతంగా

## "కేంద్ర మంత్రులు చెప్తున్నది వేరు.. క్షేత్ర స్థాయిలో జరుగుతున్నది వేరు




చంద్రబాబు.. కేంద్ర ప్రభుత్వ విధానాలను సమర్థిస్తున్నారా?

వైజాగ్ స్టీల్ ప్లాంట్‌పై కూటమి ప్రభుత్వ విధానం ఏంటో సీఎం చంద్రబాబు నాయుడు చెప్పాలి

స్టీల్ ప్లాంట్‌లో జరుగుతున్న తాజా పరిణామాలపై చంద్రబాబు వైఖరి ఏమిటి?

ఉన్న స్టీల్ ప్లాంట్‌ను కాపాడాలి ఇంకో స్టీల్ ప్లాంట్ వస్తే సంతోషమే




## విశ్వవిద్యాలయాల్లో డ్రగ్స్, గంజాయి విక్రయాలపై దృష్టి పెట్టాలి

- దెబ్బతిన్న వ్యవస్థలను పునరుద్ధరించాలి: వీసీలతో సీఎం రేవంత్‌రెడ్డి
- కొత్తగా నియమితులైన ఉపకులపతులు సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశం
- కొంతకాలంగా యూనివర్సిటీలపై నమ్మకం తగ్గుతోందని, మళ్లీ విశ్వాసం పెంచేలా పనిచేయాలి
- వీసీలు బాగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి
- తప్పులు చేస్తే ఆశ్చర్యకరమైన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుంది

# 11 నెలల కాలంలో బీఆర్ఎస్ చీకటి కోణాన్ని అంతం చేశాం

- డియర్ ప్రధాని మోదీ గారూ... మేమేం చేశామో చూడండి
- అమలు సాధ్యం కాని హామీలు ఇవ్వవద్దన్న ఖర్గే
- కాంగ్రెస్ ప్రభుత్వాలపై ప్రధాని మోదీ విమర్శలు
- తమ ప్రభుత్వంపై మీరు చేసిన విమర్శలు సరికాదన్న సీఎం
- ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానంపై పవిత్రమైన నిబద్ధత కలిగి ఉన్నాం




హైదరాబాద్: డియర్ నరేంద్రమోదీ గారూ... అంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాని మోదీకి ఎక్స్ వేదికగా కౌంటర్ ఇచ్చారు. మా ప్రభుత్వంపై మీరు చెప్పిన అవాస్తవాలను సరిదిద్దుతున్నానని పేర్కొన్నారు. అమలు చేయలేని హామీలతో కాంగ్రెస్ చాలాచోట్ల ప్రజల ముందు దోషిగా నిలబడిందని, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో అభివృద్ధి కుంటుపడి ఆర్థిక పరిస్థితి దిగజారిందని ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. ఈ విమర్శలపై సీఎం స్పందించారు. తెలంగాణ రాష్ట్రంపై, మా ప్రభుత్వంపై మీరు చేసిన ప్రకటన సరికాదని, మీ విమర్శల్లో వాస్తవిక లోపాలు ఉన్నాయని, అందుకే నేను వాస్తవాలు మీ ముందు ఉంచుతున్నానని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ పదేళ్ళ పాలనతో అందరూ ఇబ్బంది పడ్డారని, గత ఏడాది డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణలో అందరిలోనూ సంతోషం వెల్లివిరిసిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే రెండు హామీలను అమలు చేశామని వెల్లడించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,

## జార్ఖండ్ లో కాంగ్రెస్ దే గెలుపు : భట్టి విక్రమార్క




హైదరాబాద్: అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యే వరకు జార్ఖండ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నుంచి వచ్చిన ఇన్చార్జీలు నియోజకవర్గాన్ని వదిలి పెట్టవద్దని జార్ఖండ్ఎన్నికల ఇన్చార్జ్, స్టార్ క్యాంపెనర్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీలో ఏర్పాటు చేసిన సీనియర్ కాంగ్రెస్ నేతలు, జార్ఖండ్ పీసీసీ నేతలు, అసెంబ్లీ నియోజ కవర్గ ఇన్చార్జిల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఎన్నికల సందర్భంగా జార్ఖండ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి సేవ చేసే అవకాశం కల్పించినందుకు సమావేశానికి హాజరైన ఎఐసిసి జనరల్ సెక్రెటరీ కెసి వేణుగోపాల్ తోపాటు ఏఐసిసి పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. సమావేశానికి హాజరైన నేతలు అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. జార?ండ్ రాష్ట్ర ఎన్నికల్లో సీనియర్ పరిశీలకుడిగా బాధ్యతలు నిర్వహి స్తూనే మరోవైపు రామ్ గడ్, బొకోరో అసెంబ్లీ నియోజక వర్గాల బాధ్యతలు సైతం తాను తీసుకున్నట్టు తెలిపారు. రాష్ట్రానికి రాగానే జార్ఖండ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నేతలు, రాష్ట్రంలోని 90 శాతం కాంగ్రెస్ సీనియర్ పెద్దలతో సంప్రదింపులు జరిపినట్టు తెలిపారు.

# ఢిల్లీలో దారుణంగా వాయు నాణ్యత..

- ఆస్తమా, కళ్ల మంటలతో ఇబ్బంది పడుతున్న నగర వాసులు
- దేశ రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యత రోజురోజుకూ పడిపోతోంది
- ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 300కి పైనే నమోదు
- ఢిల్లీతోపాటు నేషనల్ క్యాపిటల్ రీజియన్‌లో ప్రజలు విష వాయువులను పీల్చుకుంటున్నారు



ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యత రోజురోజుకూ పడిపోతోంది. దీపావళి సందర్భంగా ప్రభుత్వం పటాకులపై నిషేధం విధించింది. అయినప్పటికీ ప్రజలు లెక్కచేయకుండా పెద్దమొత్తంలో బాంబులను కాల్చడంతో వాయుకాలుష్యం తీవ్ర స్థాయికి చేరుకుంది. దీంతో వాయు నాణ్యత దారుణంగా పడిపోతున్నది. ప్రస్తుతం ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 300కి పైనే నమోదవుతోంది. ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్‌కాస్టింగ్ అండ్ రిసెర్చ్ సంస్థ ప్రకారం.. ఇది చాలా అధ్వాన్నమైన స్థాయిలో ఉన్నట్లు. ఈ కారణంగా ఢిల్లీతోపాటు నేషనల్ క్యాపిటల్ రీజియన్‌లో ప్రజలు విష వాయువులను పీల్చుకుంటున్నారు.




## ఉగ్రవాదులకు సరిగ్గా బదులిస్తాం

- జమ్మూకశ్మీర్ లో వరుస ఉగ్ర ఘటనలు చోటు చేసుకుంటున్నాయి
- జమ్మూకశ్మీర్‌లో ఇలాంటి దాడులు దురదృష్టకరం
- గతంతో పోలిస్తే ఇటీవల కాలంలో ఈ దాడులు

# ఈనె 25 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు..

## పెద్ద ఎత్తున దుమారం ఖాయం?

ఢిల్లీ: నవంబర్ 25 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 20 వరకు కొనసాగుతాయి. ఈ సందర్భంగా పలు కీలక బిల్లులపై చర్చ జరగనుంది. నవంబర్ 26న, రాజ్యాంగం 75వ వార్షికోత్సవం సందర్భంగా, పార్లమెంటు ఉభయ సభలను పార్లమెంట్ హౌస్ సెంట్రల్ హాల్‌లో నిర్వహించవచ్చు. శీతాకాల సమావేశాల్లో వన్ నేషన్-వన్ ఎలక్షన్, వక్ఫ్ బిల్లుపై పెద్ద దుమారమే రేగే అవకాశం ఉంది. వన్ నేషన్-వన్ ఎలక్షన్ నివేదికను కేబినెట్ ఆమోదించిన తర్వాత శీతాకాల సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ప్రతిపక్ష పార్టీలు వన్ నేషన్-వన్ ఎలక్షన్‌ని వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. దేశంలో ఏకకాల ఎన్నికలకు అనుకూల వాతావరణం లేదని, ఇది సాధ్యం కాదని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. ఇది కాకుండా.. వక్ఫ్ బిల్లుపై ఏర్పడిన జేపీసీ తన నివేదికను పార్లమెంటు శీతాకాల సమావేశాలలో సమర్పించవచ్చు. దీనిపై దుమారం రేగే అవకాశాలు కూడా ఉన్నాయి. వక్ఫ్ (సవరణ) బిల్లు 2024పైను పార్లమెంటు శీతాకాల సమావేశాలలో ఆమోదించనున్నట్లు హోం మంత్రి అమిత్ షా గతంలో తెలిపిన విషయం విదితమే. నవంబర్ 26న లోక్‌సభ, రాజ్యసభ ఉభయ సభల ఉమ్మడి



సమావేశాన్ని పిలవవచ్చు. రాజ్యాంగం ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నవంబర్ 26న ఈ ఉభయ సభలు జరగనున్నాయి. పాత పార్లమెంట్ హౌస్‌లో ఒకరోజు ఉభయ సభలు జరిగే అవకాశం ఉంది. పాత పార్లమెంట్ హౌస్ సెంట్రల్ హాల్‌లోని రాజ్యాంగ సభలో ఈ ప్రత్యేక ఉభయ సభను ఏర్పాటు చేసే అవకాశం ఉంది. ఈ స్థలంలోనే 1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని ఆమోదించారు. అందుకే ఇప్పుడు నవంబర్ 26ని రాజ్యాంగ దినోత్సవంగా కూడా జరుపుకుంటున్నారు. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం పూర్తిగా అమలులోకి వచ్చింది.

## హమాస్‌కు దెబ్బ మీద దెబ్బ..
## ఇజ్రాయెల్ దాడుల్లో పొలిటికల్ చీఫ్ హతం

హమాస్: హమాస్‌ను ఇజ్రాయెల్ దెబ్బ మీద దెబ్బ కొడుతోంది. ఇప్పటికే ఆ సంస్థ చీఫ్ యహ్యా సిన్వర్‌ను మట్టుబెట్టిన ఇజ్రాయెల్ తాజాగా ఆ సంస్థ పొలిటికల్ బ్యూరో చీఫ్‌ను కూడా హతమార్చింది. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడీఎఫ్) ఈ విషయాన్ని ధ్రువీకరించింది. హమాస్ సీనియర్ అధికారి అయిన ఇజ్ అల్-దిన్ కసబ్‌ను వైమానిక దాడుల్లో హతమార్చినట్లు తెలిపింది. హమాస్ పొలిటికల్ బ్యూరోలో అతడు కీలకంగా ఉన్నట్లు పేర్కొంది. ఐడీఎఫ్ ఇంటెలిజెన్స్, ఇజ్రాయెల్ సెక్యూరిటీ ఏజెన్సీ సమాచారంతో ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు వివరించింది. ఇజ్రాయెల్‌పై ఉగ్రదాడులు అమలు పరిచేందుకు అతడికి అధికారం ఉందని తెలిపింది. కసబ్ సహాయకుడు అయ్‌మన్ అయేష్ కూడా దాడుల్లో హతమైనట్లు ఐడీఎఫ్ పేర్కొంది. హమాస్ కూడా కసబ్ మృతిని ధ్రువీకరించింది. ఆయనతోపాటు మరో అధికారి కూడా మరణించినట్లు తెలిపింది. వారు ప్రయాణిస్తున్న కారుపై ఇజ్రాయెల్ దాడి చేసిందని పేర్కొంది. అయితే, ఇజ్రాయెల్ చెబుతున్నట్లు అతడు హమాస్‌లో అత్యధిక ర్యాంకులో లేడని, కసబ్ స్థానిక గ్రూపు అధికారి మాత్రమేనని వివరించింది. మరోవైపు, లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన తాజా దాడిలో 45 మంది మృతి చెందారు.

## వ్యక్తిగత గోప్యత హక్కు పరిధిలోకి
## వివాహ సంబంధమైన గోప్యత వస్తుందని హైకోర్టు స్పష్టం

మధురై: దంపతుల్లో భార్యకు, అదే విధంగా, భర్తకు వ్యక్తిగత గోప్యత హక్కు ఉంటుందని, అది వారి ప్రాథమిక హక్కు అని మద్రాస్ హైకోర్టు మధురై ధర్మాసనం బుధవారం తీర్పు చెప్పింది. ఓ భర్త సమర్పించిన భార్య కాల్ రికార్డ్స్ డాక్యుమెంట్స్‌ను సాక్ష్యంగా పరిగణించేందుకు తిరస్కరించింది. ఆ కాల్ రికార్డ్స్‌ను ఆ భర్త రహస్యంగా సంపాదించారు. వ్యభిచారం, క్రూరత్వాలకు పాల్పడుతున్న తన భార్య నుంచి తనకు విడాకులు మంజూరు చేయాలని ఆ భర్త కోరుతున్నారు. వ్యక్తిగత గోప్యత హక్కు పరిధిలోకి వివాహ సంబంధమైన గోప్యత వస్తుందని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ హక్కును ఉల్లంఘిస్తూ సంపాదించే ఏ పత్రమైనా న్యాయస్థానాల్లో సాక్ష్యంగా అనుమతించదగినది కాదని వివరించింది. భార్య వ్యక్తిగత గోప్యతకు సంబంధించిన సమాచారాన్ని ఆమెకు తెలియకుండా, ఆమె సమ్మతి లేకుండా పొందడాన్ని నిరపాయకరమైనదిగా పరిగణించలేమని చెప్పింది. భార్యపై భర్త కానీ, భర్తపై భార్య కానీ నిఘా పెట్టకూడదని తెలిపింది. ఈ కేసులో తన భర్త సమర్పించిన కాల్ రికార్డ్స్‌ను సాక్ష్యంగా అనుమతించరాదని భార్య తమిళనాడులోని పరమకుడి సబ్ కోర్టును కోరారు. కానీ సబ్ కోర్టు ఆమె పిటిషన్‌ను తోసిపుచ్చింది. దీంతో ఆమె హైకోర్టులో అపీలు చేశారు. ఈ కాల్ రికార్డ్స్‌ను దొంగతనంగా సంపాదించినందువల్ల ఆయన తన భార్య వ్యక్తిగత గోప్యత హక్కును ఉల్లంఘించారని, ఈ పత్రాలు సాక్ష్యంగా అనుమతించదగినవి కాదని హైకోర్టు తీర్పు చెప్పింది. మహిళలకు స్వయంప్రతిపత్తి ఉంటుందని తెలిపింది. తమ వ్యక్తిగత విషయాల్లో ఇతరులు జోక్యం చేసుకోకూడదని కోరుకునే హక్కు వారికి ఉంటుందని వివరించింది.

## 200 దాటిన స్పెయిన్ వరద మృతుల సంఖ్య..
## వాలెన్సియాలోనే అత్యధికం

స్పెయిన్: యూరప్ దేశం స్పెయిన్ ప్రకృతి ప్రకోపానికి గురైంది. ఇంతకుముందెన్నడూ లేని విధంగా మెరుపు వరదలు స్పెయిన్‌లో విలయాన్ని సృష్టించాయి. భారీ వర్షాలు, వరదలు ఆ దేశ తూర్పు, దక్షిణ ప్రాంతాన్ని ముంచెత్తాయి. దీంతో గ్రామాలు, పట్టణాలు మొత్తం నీట మునిగాయి. ఇక మూడు రోజుల క్రితం సంభవించిన ఈ మెరుపు వరదలకు మరణించిన వారి సంఖ్య 200 దాటింది. దేశ వ్యాప్తంగా 205 మంది మృత్యువాత పడగా.. అందులో ఒక్క వాలెన్సియా నగరంలోనే 202 మంది మరణించారు. మరో ఇద్దరు కాస్టిల్లా మంచా రీజియన్‌లో, ఇంకొకరు యాండలూసిలో ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు. ఇక ఈ వరదలకు డజన్ల కొద్దీ ప్రజలు గల్లంతయ్యారు. గ్రామాలు, పట్టణాలు మొత్తం నీట మునిగాయి. ప్రధాన నగరాలు సైతం నదులను తలపిస్తున్నాయి. కార్లు, పెద్ద పెద్ద కంటైనర్లు వరద ప్రవాహానికి కొట్టుకుపోయాయి. ముఖ్యంగా వాలెన్సియా ప్రాంతం ఈ వరదలకు తీవ్ర ప్రభావితమైంది. ఇక్కడ అంచనాలకు మించి వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఇక్కడ కొన్ని ప్రాంతాల్లో ఏడాదికి కురవాల్సిన వర్షం ఎనిమిది గంటల్లో కురిసినట్లు పేర్కొన్నారు. భారీ వృక్షాలు, విద్యుత్ లైన్లు, ఇళ్లలోని సామగ్రి కొట్టుకుపోగా.. దుకాణాలు కూడా బురదలో కూరుకుపోయాయి. రహదారులు సైతం గుర్తుపట్టకుండా మారిపోయాయి. ప్రస్తుతం వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. వరదలు సంభవించి మూడు రోజులైనా అనేక నగరాలు, గ్రామాలు ఇంకా నీట మునిగే ఉన్నాయి. గల్లంతైన వారి కోసం అధికారులు తీవ్రంగా గాలింపు చేపడుతున్నారు. శుక్రవారం మధ్యాహ్నం నాటికి 4,500 మందికిపైగా ప్రజలను సివిల్ గార్డ్స్ రక్షించినట్లు అంతర్గత మంత్రి ఫెర్నాండో గ్రాండే మర్లాస్కా తెలిపారు. దాదాపు 3 వేల మంది అధికారులు రెస్క్యూ ఆపరేషన్స్‌లో పాల్గొంటున్నారు. కార్లు, శిథిల భవనాల్లోని మృతదేహాలను వెలికితీసేందుకు ప్రయత్నం చేస్తున్నారు. డ్రోన్లు, హెలికాప్టర్లు, స్నిఫర్ డాగ్‌ల సాయంతో సహాయక చర్యలు చేపడుతున్నారు.

## దక్షిణాది రాష్ట్రాలకు భారీ వర్ష సూచన.. ఎల్లో అలర్ట్ జారీ

అమరావతి: దక్షిణాదిలోని పలు రాష్ట్రాలకు కేంద్ర వాతావరణ శాఖ భారీ వర్ష సూచన చేసింది. ఇప్పటికే తమిళనాడు, కేరళ సహా పలు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. తాజాగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ వార్నింగ్ ఇచ్చింది. రాబోయే రెండు, మూడు రోజుల్లో తమిళనాడు, కేరళలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ రెండు రాష్ట్రాల్లో ఎల్లో అలర్ట్ జారీ అయింది. తమిళనాడులో 19 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ అయింది. కోయంబత్తూర్, మదురై, ఈరోడ్, విరుదునగర్, తిరునల్వేలి, కన్యాకుమారి, శివగంగ, కృష్ణగిరి, రామనాథపురం, ధర్మపురి, సేలం, నమక్కల్, కరూర్, తూత్తుకుడి జిల్లాల్లో భారీ వర్షాలు పడే ఛాన్సుంది. 35-45 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. దక్షిణ తమిళనాడు తీరం, గల్ఫ్ ఆఫ్ మన్నార్ మరియు కెమరూన్ ప్రాంతం చుట్టూ గాలులు గంటకు 55 కి.మీ వేగంతో వీచే అవకాశం ఉన్నందున మత్స్యకారులు.. వచ్చే 48 గంటల పాటు సముద్రంలోకి వెళ్లవద్దని సూచించారు. ఈశాన్య రుతుపవనాల కారణంగా ఈ భారీ వర్షాలు కురుస్తున్నట్లు పేర్కొంది. అక్టోబరు 17న ప్రారంభమైన ఈశాన్య రుతుపవనాలతో తమిళనాడులో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇక దేశంలో చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు హెచ్చు, తగ్గులుగా ఉన్నాయి. దోయాబ్ ప్రాంతంలో కనిష్ట ఉష్ణోగ్రత 2 నుంచి 3 డిగ్రీల సెల్సియస్ తగ్గింది. గత 24 గంటల్లో రాజస్థాన్, మధ్యప్రదేశ్, దక్షిణ దోబ్ ప్రాంతంలో ఉష్ణోగ్రత సాధారణం కంటే 2-4 డిగ్రీలు ఎక్కువగా ఉంది. ఆదివారం ఉదయం నుంచి కనిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీల సెల్సియస్ తగ్గే అవకాశం ఉందని ఎండీ తెలిపింది. ఇదిలా ఉంటే వాతావరణ పరిస్థితుల కారణంగా డెంగ్యూ, మలేరియా, లెప్టోస్పిరోసిస్, ఇన్‌ఫ్లుఎంజా వంటి అంటువ్యాధులు విస్తరిస్తున్నాయి. ఈ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులు ప్రజలను కోరుతున్నారు. దోమలు వృద్ధి చెందకుండా ఉండేందుకు తమ ఆవరణలో నిలిచిన నీటిని తొలగించాలని సూచించారు.

## విశ్వవిద్యాలయాల్లో డ్రగ్స్, గంజాయి విక్రయాలపై దృష్టి పెట్టాలి

హైదరాబాద్: రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలను సమూలంగా ప్రక్షాళన చేసి.. దెబ్బతిన్న వ్యవస్థలను పునరుద్ధరించాలని కొత్త వైస్‌ఛాన్సలర్లకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. కొత్తగా నియమితులైన ఉపకులపతులు సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కొంతకాలంగా యూనివర్సిటీలపై నమ్మకం తగ్గుతోందని, మళ్లీ విశ్వాసం పెంచేలా పనిచేయాలన్నారు. వ్యవస్థల పునరుద్ధరణకు ఏం చేయాలో అధ్యయనం చేయాలని ఉపకులపతులకు సీఎం సూచించారు. యూనివర్సిటీల్లో ప్రస్తుత పరిస్థితులపై సమగ్ర అధ్యయనం కోసం అవసరమైతే కన్సల్టెన్సీలను నియమించుకొని నివేదిక తయారు చేసుకోవాలన్నారు. ఒత్తిళ్ల ప్రభావంతో వీసీలను నియమించలేదని.. ప్రతిభ, సామాజిక సమీకరణలనే పరిగణనలోకి తీసుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. వీసీలు బాగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని.. తప్పులు చేస్తే ఆశ్చర్యకరమైన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. మంచి పని చేయడానికి వైస్ ఛాన్సలర్లకి స్వేచ్ఛ.. ప్రభుత్వ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. గతంలో వీసీలను విద్యార్థులు ఏళ్ల తరబడి గుర్తు పెట్టుకునే వారని.. ఇప్పుడు ఆ పరిస్థితి లేదని సీఎం వ్యాఖ్యానించారు. విశ్వవిద్యాలయాల్లో డ్రగ్స్, గంజాయి విక్రయాలపై దృష్టి పెట్టాలని.. విద్యార్థులను గమనిస్తూ అవసరమైన వారికి కౌన్సెలింగ్ ఇవ్వాలని రేవంత్ రెడ్డి సూచించారు.

## ఉగ్రవాదులకు సరిగ్గా బదులిస్తాం

లఖ్‌నవూ: జమ్మూకశ్మీర్ లో వరుస ఉగ్ర ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందించారు. జమ్మూకశ్మీర్‌లో ఇలాంటి దాడులు దురదృష్టకరమని అన్నారు. ఉగ్రవాదులకు దీటైన బదులు ఇస్తామని హెచ్చరించారు. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో జరిగిన మీడియా సమావేశంలో రాజ్‌నాథ్ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. "జమ్మూకశ్మీర్‌లో ఉగ్రదాడులు నిజంగా దురదృష్టకరం. గతంతో పోలిస్తే ఇటీవల కాలంలో ఈ దాడులు తగ్గుముఖం పట్టాయి. స్థానికంగా భద్రతాపరంగా ఎటువంటి లోపాలు లేవు. మన భద్రతా దళాలు అప్రమత్తంగా ఉన్నాయి. జమ్మూకశ్మీర్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. అతి త్వరలోనే అక్కడ ఉగ్రవాద కార్యకలాపాలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోతాయి. ఉగ్రవాదులకు మన సైన్యం తగిన బుద్ధి చెబుతోంది. ఇప్పటివరకు ఎందరో ఉగ్రవాదులను మట్టుపెట్టాం" అని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. కాగా.. నేటి తెల్లవారుజామున బందిపోరా జిల్లాలో ఉగ్రవాదులు, భారత సైన్యానికి మధ్య ఎదురుకాల్పులు జరిగినట్లు అధికారులు వెల్లడించారు. అంతకుముందు.. అఖ్నూర్ సెక్టార్‌లో ఆర్మీ వాహనం పై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఇటీవల కాలంలో వరుసగా జరుగుతోన్న ఈ ఘటనలపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలోనే అనంతనాగ్ జిల్లాలో ఇద్దరు ఉగ్రవాదులను సైన్యం మట్టుబెట్టింది.

## "కేంద్ర మంత్రులు చెప్తున్నది వేరు.. క్షేత్ర స్థాయిలో జరుగుతున్నది వేరు

విశాఖపట్నం: వైజాగ్ స్టీల్ ప్లాంట్‌పై కూటమి ప్రభుత్వ విధానం ఏంటో సీఎం చంద్రబాబు నాయుడు చెప్పాలని ఎమ్మెల్సీ, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ నిలదీశారు. బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు. "కేంద్ర మంత్రులు చెప్తున్నది వేరు.. క్షేత్ర స్థాయిలో జరుగుతున్నది వేరు. స్టీల్ ప్లాంట్‌లో జరుగుతున్న తాజా పరిణామాలపై చంద్రబాబు వైఖరి ఏమిటి?. కేంద్ర ప్రభుత్వ విధానాలను బాబు సమర్థిస్తున్నారా?. ఈ ప్రాంత మనోభావాలను గౌరవించాలి. స్టీల్ ప్లాంట్ కోసం రాజకీయం చేయొద్దు. ఉమ్మడి ఆంధ్రుల హక్కు ఇది. చంద్రబాబు ఖచ్చితంగా వివరణ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. స్టీల్ ప్లాంట్‌పై ద్వంద్వ వైఖరితో వెళ్తే ప్రజలు ఉపేక్షించరు. ఉన్న స్టీల్ ప్లాంట్‌ను కాపాడాలి. ఇంకో స్టీల్ ప్లాంట్ వస్తే సంతోషమే. కానీ విశాఖ స్టీల్ ప్లాంట్ కొనసాగాలి. వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉండగా స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై ఒక్క నిర్ణయం కూడా జరగలేదు. ..పాల డైరీల చరిత్రలో ఎన్నడూ పాల సేకరణ ధర తగ్గించలేదు. చంద్రబాబు ప్రభుత్వం ఎందుకు పాల సేకరణ ధర తగ్గించింది. చంద్రబాబు వెంటనే పాడి రైతులకు న్యాయం చెయ్యాలి. అమూల్ వచ్చాక రాష్ట్రంలో పాల సేకరణ ధర పెరిగింది. విశాఖ డెయిరీలో పాల సేకరణ ధర ఎందుకు తగ్గించారో సమాధానం చెప్పాలి. పాడి రైతుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి. మరోవైపు.. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయి. చట్టం ఒక పక్షం వహిస్తుంది. చట్టం నాలుగు పాదాలపై ఉండాలి. ఏకపక్షం వహించడం మంచిది కాదు. ఇసుక ఉచితం అని చెప్పి ప్రజలను మోసం చేశారు. గతంలో ఇసుక పాలసీ చాలా సులభంగా ఉండేది.నాడు విశాఖలో ఇసుక రూ రూ. 13వేలకు వచ్చేది.

# బ్రాండ్ ఏపీ అమెరికా టూర్ గ్రాండ్ సక్సెస్

మొదటి పేజి తరువాయి



వారం రోజులు అవిశ్రాంతంగా సాగించిన సుడిగాలి పర్యటనలో ప్రపంచంలోనే దిగ్గజ కంపెనీలుగా పేరొందిన మైక్రోసాఫ్ట్, టెస్లా, అమెజాన్, ఎన్ విడియా, యాపిల్, గూగుల్ క్లౌడ్, పెరోట్ గ్రూప్, రేవేచర్, సేల్స్ ఫోర్స్, ఫాల్కన్ ఎక్స్, ఈక్వెనెక్స్, జడ్ స్కాలర్ తదితర కంపెనీల ప్రతినిధులతో భేటీ అయ్యారు. గత నెల 29వతేదీన లాస్ వేగాస్‌లో 23దేశాల నుంచి 2300 చిన్న, మధ్యతరహా పారిశ్రామికవేత్తలు హాజరైన ఐటీ సర్వ్ సినర్జీ సమ్మిట్‌కు విశిష్ట అతిథిగా హాజరై రాష్ట్రంలో పెట్టుబడులకు గల అనుకూలతలను వివరించారు. యూఎస్ ఇండియా బిజినెస్ కౌన్సిల్, ఇండియాస్పోరా ప్రతినిధులతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకు ఇదే మంచి తరుణమంటూ చైతన్యాన్ని నింపారు. స్టాన్ ఫోర్డ్ వర్సిటీలో చదవడంతో పాటు ప్రపంచబ్యాంకులో పనిచేసిన అనుభవంతో ఏపీలో పారిశ్రామికాభివృద్ధికి తాము చేపడుతున్న నిర్మాణాత్మక చర్యలు, డిజిటల్ గవర్నెన్స్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాలను ఆయా కంపెనీల అధినేతలకు తెలియజేశారు. ఏపీపై గత అయిదేళ్లుగా నెలకొన్న దురభిప్రాయాన్ని తొలగించి, పారిశ్రామికవేత్తల్లో నమ్మకం కలిగించడంలో మంత్రి లోకేశ్ కృతకృత్యులయ్యారు.

గత 5 ఏళ్లలో ఏం జరిగింది?

2014-19 నడుమ విభజిత ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి చంద్రబాబు రేయింబవళ్లు శ్రమించి రాష్ట్రానికి తెచ్చిన పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోయాయి. రూ. 2వేల కోట్ల విలువైన కియా అనుబంధ సంస్థలు పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. రేణిగుంటలో రిలయన్స్ (రూ. 15వేలకోట్లు), విశాఖలో అదానీ డేటా సెంటర్ (రూ. 70వేలకోట్లు), బీఆర్ శెట్టి సంస్థలు (రూ. 12వేల కోట్లు), ఒంగోలులో ఏపీ పేపర్ మిల్స్ (రూ. 24వేల కోట్లు) ఏర్పాటుకు కంపెనీలతో చంద్రబాబు ఒప్పందాలు చేసుకుంటే, వైసీపీ పాలనలో అవన్నీ తరలిపోయాయి. దీంతో పరిశ్రమదారుల్లో నెలకొన్న అభద్రతాభావాన్ని తొలగించి భరోసా కల్పించడం ద్వారా తిరిగి రాష్ట్రానికి రప్పించే గురుతర బాధ్యతను మంత్రి నారా లోకేశ్ తలకెత్తుకున్నారు.

బాధ్యతలు చేపట్టిన నాటి నుంచే ఆపరేషన్

వాస్తవానికి రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రిగా ఈ ఏడాది జూన్ 24వ తేదీన బాధ్యతలు చేపట్టిన మంత్రి నారా లోకేశ్ అప్పటి నుంచే ఆపరేషన్ ప్రారంభించారు. పారిశ్రామికవేత్తల్లో విశ్వాసాన్ని నింపేందుకు పలు దఫాలుగా కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ప్రతినిధులతో చర్చించారు. వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, ఏపీఈడీబీ (ఏపీ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు) సీఈఓ, సీఐఐ ప్రతినిధులు సభ్యులుగా ఏర్పాటైన ఇండస్ట్రీస్ కన్సల్టేటివ్ కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. విశాఖలో రెండుసార్లు ఏపీ ఐటీ అసోయేషన్ ప్రతినిధులతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. మంత్రి లోకేశ్ చేపట్టిన చర్యలతో పారిశ్రామికవేత్తలకు నమ్మకం కుదిరింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసేందుకు అమరావతికి వచ్చిన టాటా గ్రూపు ఛైర్మన్ చంద్రశేఖరన్‌తో కేవలం 90 నిమిషాలు భేటీ అయి విశాఖకు టీసీఎస్ రావడానికి ఒప్పించారు. దీనిద్వారా 10వేలమంది ఐటీ నిపుణులకు ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించి, త్వరలో కార్యకలాపాలు ప్రారంభించేందుకు టీసీఎస్ ఏర్పాట్లు చేసుకుంటోంది. రాష్ట్రంలో ఫాక్స్ కాన్ సిటీని ఏర్పాటు చేసేందుకు ఆ సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో విజయవాడకు వచ్చిన హెచ్‌సీఎల్ సంస్థ ప్రతినిధులతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యాక, మరో 15వేల ఉద్యోగాలు కల్పించేలా సంస్థను విస్తరించేందుకు ఆ సంస్థ సిద్ధమైంది. బ్రాండ్ ఏపీ కోసం కేవలం 4నెలల వ్యవధిలో మంత్రి లోకేశ్ చేసిన ప్రయత్నాలతో పెట్టుబడిదారుల్లో జోష్ నెలకొంది.

## 11 నెలల కాలంలో బీఆర్ఎస్
## చీకటి కోణాన్ని అంతం చేశాం

మొదటి పేజి తరువాయి



మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ. 10 లక్షల కవరేజీని అమలు చేశామన్నారు. గత పది నెలల కాలంలో తెలంగాణలో 101 కోట్లకు పైగా మహిళలు ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించుకున్నారని, తద్వారా వారు రూ. 3,433.36 కోట్లు ఆదా చేసుకున్నట్లు పేర్కొన్నారు. రైతులకు భరోసా ఇచ్చే క్రమంలో రైతు రుణమాఫీని అమలు చేశామన్నారు. దీంతో రాష్ట్రంలోని 22,22,365 మంది రైతులు అప్పులు లేకుండా రాజులా జీవిస్తున్నారని తెలిపారు. రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేశామని, ఇప్పటికే రూ. 18 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ అయ్యాయని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని గుర్తు చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో గ్యాస్ సిలిండర్ ధరలు ఎక్కువగా ఉన్నాయని, కానీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో మాత్రం కేవలం రూ. 500కే గ్యాస్ సిలిండర్ వస్తుందని పేర్కొన్నారు. ఈ గ్యాస్ సిలిండర్ల ద్వారా 42,90,246 మంది లబ్ధి పొందినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని... ఇలా వచ్చిన కొన్నిరోజుల్లోనే ఏ బీజేపీ ప్రభుత్వం సాధించని రికార్డ్ సాధించాం అని పేర్కొన్నారు. హాస్టల్ విద్యార్థులకు చేసే కేటాయింపులు 40 శాతానికి పైగా పెంచామన్నారు. నిర్లక్ష్యానికి గురైన మూసీ పునరుజ్జీవానికి తాము అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. నదులు, చెరువులను తాము రక్షిస్తున్నామని తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఒక్క అంగుళం చెరువు కూడా ఆక్రమణకు గురి కాలేదన్నారు. ఫ్యూచర్ సిటీ కోసం మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానంపై పవిత్రమైన నిబద్ధత కలిగి ఉన్నామని పేర్కొన్నారు. 11 నెలల కాలంలో బీఆర్ఎస్ చీకటి కోణాన్ని అంతం చేశామన్నారు. ఇప్పుడు తెలంగాణ ఉదయించిన సూర్యుడిలా ప్రకాశిస్తోందని పేర్కొన్నారు. కాగా, ఆర్థికంగా ఆచరణ సాధ్యం కాని హామీలు ఇవ్వవద్దని, బడ్జెట్‌కు అనుగుణంగా మనం హామీలు ఇవ్వాలని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే తమ పార్టీ రాష్ట్ర యూనిట్లకు సూచించారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వాలపై విమర్శలు గుప్పించారు. దీనికి సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు.


## ఢిల్లీలో దారుణంగా వాయు నాణ్యత..

మొదటి పేజి తరువాయి



తద్వారా తీవ్ర అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. దేశ రాజధానిలో దీపావళి రాత్రి అధిక స్థాయిలో వాయు కాలుష్యం నమోదైంది. పలు ప్రాంతాల్లో ఏక్యూఐ రీడింగ్‌లు గరిష్ఠ సాయి 999కి చేరాయి. దీని కారణంగా ఢిల్లీ - ఎన్సీఆర్ ప్రాంత ప్రజలు తీవ్ర ఆరోగ్య సమస్యలను నివేదించినట్లు ఓ సర్వే తాజాగా వెల్లడించింది. 69 శాతం కుటుంబాల్లో కనీసం ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది గొంతునొప్పి, దగ్గుతో సహా కాలుష్య సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నట్లు సదరు సర్వే నివేదించింది. డిజిటల్ ప్లాట్‌ఫారమ్ అయిన లోకల్ సర్కిల్స్ ఈ సర్వే నిర్వహించింది. ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలో 21 వేల కంటే ఎక్కువ మందిపై సర్వే చేసింది. పెరుగుతున్న వాయు కాలుష్యం కారణంగా 62 శాతం కుటుంబాల్లో ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది కళ్ల మంటలను ఎదుర్కొంటున్నట్లు తేలింది. 46 శాతం మంది ముక్కు కారటం వంటి సమస్యలు నివేదించారు. ఇక 31 శాతం మంది శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు లేదా ఆస్తమా ఉన్నట్లు తెలిపారు. మరో 31 శాతం మంది తలనొప్పిని ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు. 23 శాతం మంది ఏకాగ్రతను కోల్పోతున్నట్లు ఆందోళన వ్యక్తం చేయగా.. 15 శాతం మంది నిద్రపోతున్న సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు నివేదించారు. అయితే, 31 శాతం మంది మాత్రం కాలుష్యం కారణంగా ఎలాంటి ఇబ్బందులనూ నివేదికంకపోవడం విశేషం. రాజధాని వాసులు చాలా మంది ఇప్పటికే దగ్గు, జలుబు, ఆస్తమా, బ్రోన్కైటిస్ క్రానిక్, క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ వంటి శ్వాసకోశ రుగ్మతలతో బాధపడుతున్నట్లు సదరు నివేదిక వెల్లడించింది. రానున్న రోజుల్లో ఢిల్లీ దాని పరిసర ప్రాంతాల్లో ఏక్యూఐ స్థాయిలు మరింత దిగజారే అవకాశం ఉందని సదరు సర్వే ఆందోళన వ్యక్తం చేసింది. ఇక ఇదే సర్వే.. రాజధానిలో క్షీణిస్తున్న గాలి నాణ్యతను ఎదుర్కొనేందుకు ఎలా సిద్ధమవుతున్నారని ఢిల్లీ వాసులను ప్రశ్నించింది. 10,630 మందిలో 15 శాతం మంది ఈ సీజన్‌లో నగరాన్ని వదిలి వెళ్లిపోవాలని యోచిస్తున్నట్లు తెలిపారు. మరో 9 శాతం మంది రోగనిరోధక శక్తి పెరిగే ఆహారాలు, పానీయాలు తీసుకుంటూ ఇంటి పట్టునే ఉండాలనుకుంటున్నట్లు సమాధానం ఇచ్చారు. మరో 23 శాతం మంది ఎయిర్ ప్యూరిఫైయర్‌లను ఉపయోగించాలని యోచిస్తున్నారు. కొందరు కాలుష్య సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. మరికొందరు కాలుష్యాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్లు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు. అయితే, గత కొంతకాలంగా ఢిల్లీలో గాలి నాణ్యత ప్రమాదకరంగా మారుతోన్న విషయం తెలిసిందే. పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలపెట్టడానికి తోడు.. మంచు రాజధానిని కమ్మేయడంతో ఈ పరిస్థితి తలెత్తుతోంది. కాలుష్య నియంత్రణకు పాలకులు ఎన్ని చర్యలు చేపట్టినా ఫలితం ఉండటం లేదు. రోజురోజుకూ గాలి నాణ్యత క్షీణిస్తోంది. ఈ కారణంగా నగర వాసులు తీవ్ర అనారోగ్య సమసల్యకు గురికావాల్సి వస్తోంది.

## శ్రీశైలంలో కార్తికమాసోత్సవాలు షురూ..
## గర్భాలయ దర్శనాలు బంద్



శ్రీశైలం: అష్టాదశ శక్తిపీఠాల్లో ఒకటైన శ్రీశైల మల్లన్న ఆలయంలో కార్తీక మాసోత్సవాలు ప్రారంభమయ్యాయి. శనివారం నుంచి డిసెంబర్ 1 వరకు కార్తీక మాసోత్సవాలను నిర్వహించనున్నారు. ఆధ్యాత్మికంగా దివ్యమైనదిగా భావించే ఈ మాసంలో మల్లికార్జున స్వామివారి దర్శనానికి లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. ఈనేపథ్యంలో నెల రోజులపాటు గర్భాలయ దర్శనాలను అధికారులు నిలిపివేశారు. అదేవిధంగా శని, ఆది, సోమవారాల్లో మలన్న స్పర్శదర్శనాన్ని కూడా బంద్ చేశారు. మంగళవారం నుంచి శుక్రవారం వరకు సామూహిక అభిషేకాలు, స్పర్శ దర్శనాలు యధావిధిగా కొనసాగుతాయి. కార్తికమాసంలో దీపాలు వెలిగించడాన్ని భక్తులు శుభప్రదంగా భావిస్తారు. ఈ నేపథ్యంలో ఆలయ ఉత్తర మాఢ వీధుల్లో మట్టి దీపాలు వెలిగించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. కార్తీకమాస పర్వదినాలు, సెలవు రోజులలో భక్తుల సంఖ్య అధికంగా ఉండే అవకాశం ఉంది. కావున భక్తులందరికీ సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు వీలుగా కార్తీక మాసమంతా కూడా గర్భాలయ ఆర్జిత అభిషేకాలను పూర్తిగా నిలిపివేశారు. అలాగే కార్తీకమాస రద్దీ రోజులలో అనగా శని, ఆది, సోమ వారాలు శుద్ధ ఏకాదశి, కార్తీక పూర్ణిమ మొదలైన రోజులు ( కార్తీకమాసంలో మొత్తం 16 రోజులు) స్వామివారి స్పర్శదర్శనం పూర్తిగా నిలిపివేశారు. ఈ రద్దీ రోజుల్లో సామూహిక ఆర్జిత అభిషేకాలను కూడా నిలిపివేశారు. కార్తీకమాసంలో ఉచిత స్పర్శదర్శనం తాత్కాలికంగా రద్దు చేశారు. సాధారణ రోజుల్లో రోజుకు మూడు విడతలుగా స్పర్శదర్శనం, మూడు విడతలుగా సామూహిక ఆర్జిత అభిషేకాలకు అవకాశం కల్పించబడుతుంది. కాగా భక్తులు స్పర్శదర్శనం టికెట్లను, ఆర్జిత అభిషేకాల టికెట్లను ఆన్‌లైన్‌లో మాత్రమే పొందవలసి ఉంటుంది. ఇప్పటికే నవంబర్ నెల టికెట్ల కోటాను దేవస్థానం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచడం జరిగింది. టికెట్ల లభ్యతను బట్టి ప్రారంభ సమయానికి కంటే ఒక గంట ముందు వరకు కూడా భక్తులు ఆన్‌లైన్ ద్వారా టికెట్లను పొందే అవకాశం కల్పించబడింది. టికెట్లను www.srisailadevasthanam.org వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చు లేదా ఆండ్రాయిడ్ మొబైల్‌లో srisaila devasthanam యాప్ డౌన్‌లోడ్ చేసుకుని కూడా టికెట్లు పొందవచ్చు.

## కేంద్రం లెక్కలు చూసైనా బుద్ధి తెచ్చుకోండి..: కేటీఆర్



హైదరాబాద్: కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన అద్భుతమైన స్కీములను స్కాములని దుష్ప్రచారం చేసిన దుర్మార్గులు ఇకనైనా తీరు మార్చుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హితవు పలికారు. గత పదేండ్లలో తెలంగాణలో వేల కోట్ల అభివృద్ధి జరిగిందని కేంద్రం ప్రకటించిన లెక్కలను చూసైనా బుద్ధి తెచ్చుకోవాలంటూ చురకలంటించారు. కళ్లముందు ఆవిష్కృతమైన ఈ అద్భుతాలను చూసి ఇప్పటికైనా మారలని సూచించారు. పంటల దిగుబడిలోనే కాదు, పశు సంపదలోనూ గత పదేండ్లు పండగేనని చెప్పారు. కులవృత్తులకూ కేసీఆర్ కొండంత అండగా నిలవడం వల్లే పశుసంపదలోనూ గణనీయ వృద్ధి సాధించని తెలిపారు. గ్రామీణ తెలంగాణలో ఉపాధి పెంచాలనే తపన, సంపద సృష్టిలో అందరినీ భాగస్వామ్యం చేయాలనే తాపత్రయం తమదని వెల్లడించారు. తెలంగాణలో ఉన్న డిమాండ్ తగ్గట్టుగా ఇక్కడే మాంసం, పౌల్ట్రీ ఉత్పత్తులు పెంచే ప్రయత్నం చేశామన్నారు. ఇతర రాష్ట్రాలనుంచి ప్రతినిత్యం వచ్చే వందలాది లారీల దిగుబడికి గత పదేండ్లలో కళ్లెంవేశాని చెప్పారు. ప్రతి ఆలోచన వెనక ఒక సుదీర్ఘ అధ్యయనం ఉందని, కేసిఆర్ లక్ష్యం ఆరోగ్య తెలంగాణ నిర్మాణమని స్పష్టం చేశారు. నేడు గొర్లు, చేప పిల్లల పంపిణీని నిలిపేసి కుల వృత్తులను రూపుమాపే కుట్రలు చేస్తున్న పాలకులారా కేంద్ర లెక్కలు చూసైనా బుద్ధి తెచ్చుకోవాలంటూ ఎక్స్ వేదికగా సూచించారు.

## 1500 కోట్ల మైళ్ల దూరంలో వోయేజర్-1..
## ఆ స్పేస్‌క్రాఫ్ట్‌తో నాసా రీకాంటాక్ట్



న్యూఢిల్లీ: వోయేజర్-1 స్పేస్‌క్రాఫ్ట్ లో ఉన్న రేడియో ట్రాన్స్‌మిటర్ 47 ఏళ్ల తర్వాత రియాక్ట్ అయ్యింది. ఆ స్పేస్‌క్రాఫ్ట్ ఇప్పుడు భూమికి సుమారు 1500 కోట్ల మైళ్ల దూరంలో ఉన్నది. అక్టోబర్ 16వ తేదీన ఆ స్పేస్‌క్రాఫ్ట్‌కు పంపిన కమ్యూనికేషన్ సిగ్నల్ కు రిప్లై రాలేదు. దీంతో నాసా శాస్త్రవేత్తలు ఆ అంతరిక్షనౌకతో మళ్లీ కాంటాక్ట్ అయ్యారు. 1981లో ఉన్న టెక్నాలజీ ఆధారంగా తయారు చేసిన రేడియో ట్రాన్స్‌మిటర్లు ఆ స్పేస్‌క్రాఫ్ట్‌లో ఉన్నాయి. కాలిఫోర్నియాలో ఉన్న జెట్ ప్రొపల్షన్ ల్యాబరేటరీ లోని శాస్త్రవేత్తలు.. అక్టోబర్ 24వ తేదీన మళ్లీ ఆ స్పేస్‌క్రాఫ్ట్‌తో కాంటాక్టులోకి వచ్చారు. ట్రాన్స్‌మిటర్లలో లోపం తలెత్తడంతో అక్టోబర్ 16వ తేదీన కమ్యూనికేషన్ అంతరాయం ఏర్పడింది. భూమి నుంచి వొయేజర్ లేదా వొయేజర్ నుంచి భూమికి సిగ్నల్ అందాలంటే సుమారు 23 గంటల సమయం పడుతుంది. అయితే 16వ తేదీన పంపిన సిగ్నల్‌కు 18వ తేదీన రెస్పాన్స్ వచ్చింది. దీంతో అది ఆలస్యంగా స్పందించినట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. వోయేజర్‌లో ఉన్న ప్రొటెక్షన్ సిస్టమ్ వల్ల రెండో ట్రాన్స్‌మిటర్ ఆన్ అయినట్లు శాస్త్రవేత్తలు నిర్ధారణకు వచ్చారు. వొయేజర్1లో రెండు రేడియో ట్రాన్స్‌మిటర్లు ఉన్నాయి. ఎక్స్ బ్యాండ్ అనే ట్రాన్స్‌మిటర్‌ను మాత్రమే చాన్నాళ్లుగా వాడుతున్నారు. ఎస్ బ్యాండ్ అనే మరో ట్రాన్స్‌మిటర్.. 1981 నుంచి వాడలేదు. అయితే ఇప్పుడు ఆ ఎస్ బ్యాండ్ ట్రాన్స్‌మిటర్ ఆన్ అయినట్లు గుర్తించారు. వోయేజర్ 1 ప్రస్తుతం హీలియోస్పియర్‌ను దాటేసింది.

## విజయనగరం ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదల..




విజయనగరం: విజయనగరం జిల్లా స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికకు నగారా మోగింది. ఈ నెల 28న ఎన్నిక నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. అయితే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఇందుకూరి రఘురాజు ఎన్నికయ్యారు. సార్వత్రిక ఎన్నికల ముందు ఆయన పార్టీ వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడ్డారని, టీడీపీ నాయకులతో కలిసి వివిధ ప్రారంభోత్సవ కార్యక్రమాలకు హాజరయ్యారని, ఆయన్ని శాసనమండలి సభ్యుడికి అనర్హుడిగా ప్రకటిస్తూ చర్యలు తీసుకోవాలని.. మండలిలో ఆ పార్టీ విప్ పాలవలస విక్రాంత్ ఛైర్మన్ కు గతంలో ఫిర్యాదు చేశారు. ఇక, దీనిపై రఘురాజు వివరణ తీసుకున్నా.. ఆదారిత వివరణ ఇవ్వకపోవడంతో ఛైర్మన్ అనర్హత వేటు వేశారు. దీంతో, జూన్ 3వ తేదీ నుంచి ఈ స్థానం ఖాళీ అయింది. 2027 డిసెంబర్ ఒకటి వరకు పదవీ కాలం ఉన్నప్పటికీ రఘురాజును అనర్హుడిగా ప్రకటించడంతో ఆయన న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తొలిత ఈ స్థానానికి నోటిఫికేషన్ ఇవ్వొదన్న ఎన్నిక సంఘానికి న్యాయస్థానం సూచన చేసింది. ఇక, ఇంత వరకు వేచి చూసిన ఎన్నిక సంఘం.. శుక్రవారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నోటిఫికేషన్ తో నెల రోజుల పాటు జిల్లాలో రాజకీయ వాతావరణం వేడెక్కనుంది. శుక్రవారం నుంచే జిల్లాలో ఎన్నికల నియమావళి అమల్లోకి వస్తుందని కేంద్ర ఎన్నికల సంఘం కార్యదర్శి ఢిల్లీలో విడుదల చేసిన పకటనలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. జిల్లా పర్యటన కూడా వాయిదా పడిన విషయం విదితమే..

## పీఎం సూర్యఘర్ ముఫ్ట్ బిజ్లీయోజన



కావలి (శుభోదయం న్యూస్) : బోగోలుమండలంలోనివిద్యుత్ వినియోగదారులు మంగళవారం కావలిలోజరిగే "పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలియోజన" పథకం కార్యక్రమంలోపాల్గొని పథకంద్వారా లభించేప్రయోజనాలనుతెలుసుకోవాలని, బోగోలువిద్యుత్ శాఖ ఏఈ జడరాయ ఆదివారంఒకప్రకటనలోతెలిపాడు. ఈనెల4వతేదీ మధ్యాహ్నం మూడుగంటలనుండి 6గంటలవరకు కావలి తుమ్మలపెంటరోడ్డులోని స్పందనఫంక్షన్ హాల్ నందు సదస్సు నిర్వహించడంజరుగుతుందని, కార్యక్రమానికి కావలిశాసనసభ్యుడు దగుమాటివెంకటకృష్ణారెడ్డి, మునిసిపల్ కమిషనర్, రెవెన్యూ విద్యుత్ శాఖ ఉన్నతాధికారులుపాల్గొంటారన్నారు. పెద్దసంఖ్యలోవిద్యుత్ వినియోగదారులుపాల్గొని పథకం వలనకలిగే ప్రయోజనాలు, అధిక విద్యుత్ బిల్లులనుండివిముక్తి పొందాలనిఆయనకోరాడు.

## బోగోలులో ఉచితమెగా వైద్యశిబిరం



బిట్రగుంట (శుభోదయం న్యూస్) : బోగోలుమేజరుపంచాయతీ రాజావీధిలోని శ్రీ షిరిడ సాయిబాబా మందిరం వివాహవేదికనందు ఆదివారం విశ్వనాథరావుపేటకుచెందిన పసుపులేటిశేషయ్య ఆధ్వర్యంలో నెల్లూరు శ్రీవత్స గుండె మరియు చిన్న పిల్లల వైద్యశాల సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. శిబిరంలో ఊపిరితిత్తులు మరియు శ్వాసకోశ వైద్యనిపుణులు డాక్టర్ కె. కళ్యాణి, చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ కె. చిరంజీవిపాల్గొని సుమారు 100 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి, ఉచితంగా నాణ్య మైన మందులుపంపిణీచేశారు. ఈ సందర్భంగావారుమాట్లాడుతూ జిల్లాలోఅనేకప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, అవసరమైనవారునెల్లూరులోని తమక్లినిక్ కు వస్తే సగంధరకే వైద్యంఅందిస్తామన్నారు. శిబిరం నిర్వహించడానికి సహకరించిన బచ్చుఅమరచారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ ఆనందసాగర్, గ్రామపెద్దలు, వైద్య సిబ్బందికి ధన్యవాదాలుతెలిపారు.

## నవంబర్ 10నయూటిఎఫ్ స్వర్ణోత్సవ జిల్లా మహాసభలు

## పోస్టర్లను ఆవిష్కరించిన మంత్రి సవితమ్మ



శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో పోతులయ్య (శుభోదయం న్యూస్ ): ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భావించి 50 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా శ్రీసత్యసాయి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 10ఆదివారం కదిరి జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాల నందు జరిగే యూటిఎఫ్ స్వర్ణోత్సవ మహా సభల పోస్టర్లను రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఆదివారం ఆవిష్కరించారు.అదేవిధంగా యుటిఎఫ్ సత్యసాయి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శెట్టిపి జయచంద్రారెడ్డి, ఎం సుధాకర్ లు ఆదివారంపట్టలోని పెనుకొండ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత 50 సంవత్సరాలనుండి ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పట్ల రాజీలేని పోరాటాలు కొనసాగిస్తూ బాధ్యతలు నెరవేరుస్తూ, హక్కులకై పోరాడుతూ, ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు పాటుపడుతూ, ముఖ్యంగా సమాజం ఇబ్బందికర పరిస్థులున్నప్పుడు, సమాజానికి అండగా నిలబ్యాడుతూ ముఖ్యంగా కరోనా1,కరోనా 2 సమయంలో లక్షలాది రూపాయలు వెచ్చించి ప్రజలకు అండగా ఉండడం, ప్రతి సంవత్సరం 10 వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఉపయోగపడేవిధంగా ఎస్ ఎస్ సి మోడల్ పేపర్స్ ను అందించడం అభినందనీయం అని, మంత్రి సవితమ్మను యూటిఎఫ్ నాయకులు కొనియాడారు. ఉపాధ్యాయ సమస్యల పట్ల పోరాట పటిమను చూపాలని దానితో పాటు ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు యూటిఎఫ్ పాటుపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్, గౌరవాధ్యక్షులు భూతన్న, సీనియర్ నాయకులు నారాయణ స్వామి, రమేష్ , రవీంద్రనాథ్, ఉపేంద్ర, ఆది జినేష్, నరసింహులు, సుదర్శన్,రామాంజినేయులు, గోవిందప్ప, ఎం ఆంజనేయులు,ఎ లక్ష్మయ్య, అమర్ నారాయణరెడ్డి , బిళ్ళే రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## పెదముషిడివాడ పంచాయితీలో పెందుర్తి

## ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబును కలిసిన జనసేన యువత



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్): అనకాపల్లి జిల్లా పరవాడ మండల కేంద్రమైన పెదముషిడివాడ గ్రామ జనసేన నాయకులు పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ కార్యక్రమానికి సుమారుగా 40 మంది యువత పాల్గొనడం జరిగింది అయితే యువతకి ఉన్న సమస్యలను పంచకర్ల రమేష్ బాబు వివరించడం జరిగింది అయితే వాటికి సానుకూలంగా స్పందించి మీరు ఇప్పటినుంచి నా కుటుంబం అని చెప్పి ఇకనుంచి మీ యూత్ పేరును పంచకర్ల యువసేన అని నామకరణం చేయండి అని చేపారు మీకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటాను అని బరోసా ఇచ్చారు మా యూత్ అందరికీ ఇంతటి అవకాశం కల్పించిన మా ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేసారు.

## యు.టి.ఎఫ్ మండలం నూతన కమిటీ ఎన్నిక

## యుటిఎఫ్ మండల అధ్యక్షుడిగా షేక్ నజీర్ ఎన్నిక



నల్లచెరువు, మండల రిపోర్టర్ – బావాజీ వాదులపల్లి (శుభోదయం న్యూస్): నల్లచెరువు మండల యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నూతన కమిటీ ఎన్నిక ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షుడిగా షేక్ నజీర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి యుటిఎఫ్ జిల్లా కోశాధికారి డి శ్రీనివాసులు,ఎన్నికల పరిశీలకులుగా జిల్లా కార్యదర్శి చెన్నూర్ తాహీర్ వలి,ఆడిట్ ఆఫీసర్ గా వై వి సుబ్బారెడ్డిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నల్లచెరువు మండల యుటిఎఫ్ అధ్యక్షులుగా షేక్ నజీర్,ప్రధాన కార్యదర్శిగా ఎల్.రవివర్ధన్ రెడ్డి, గౌరవాధ్యక్షులుగా జి.ఆనంద్, ఉపాధ్యక్షులుగా రమేష్ నాయక్, పద్మావతి,కోశాధికారిగా యుగంధర్ రెడ్డి, జిల్లా కౌన్సిలర్లుగా ఎం.ఆజం భాష ,మహబూబ్ బాషా,ఆడిట్ కమిటీ కన్వీనర్ గా ఎస్ ఇర్ఫాన్ భాషా లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కోశాధికారి డి శ్రీనివాసులు, చెన్నూరు తాహెర్ వలి మాట్లాడుతూ యుటిఎఫ్ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వర్ణోత్సవాలను చేసుకుంటున్నామని తెలిపారు.ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ కోసం యూటీఎఫ్ ఎంతో పోరాటం చేసిందన్నారు. ప్రభుత్వ బడులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. పని సర్దుబాటు సక్రమముగా లేదని, ప్రభుత్వం ఉపాధ్యాయులకు 20 వేల కోట్ల బకాయిలు చెల్లించాల్సిదన్నారు.కానీ కేవలం 350 కోట్లు మాత్రమే చెల్లించారని తెలిపారు.మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరారు. పి ఆర్ సి కమిషన్ వేయాలని తెలిపారు. ఐ.ఆర్ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.సి.పి.ఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, బకాయిలు ఉన్న పీఎఫ్, ఏ పీ జి ఎల్ ఐ సి చెల్లించాలని కోరారు. ఎన్నికైన నూతన సభ్యులు ఉపాధ్యాయ సమస్యల పట్ల విద్యారంగ పరిరక్షణకై తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహేంద్ర,రియాజ్,వెంకట్రామిరెడ్డి, రూఫీ, టీవీఎన్ రమేష్ బాబు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హిందూ శ్మశానవాటిక ఎక్కడ..?

### మేజర్ పంచాయతీలో కానరాని

### హిందూ ప్రత్యేక శ్మశానవాటిక



నల్లచెరువు మండల రిపోర్టర్ బావాజీ వాదులపల్లి (శుభోదయం న్యూస్) : ఏ మత ఆచార వ్యవహారాలు,సంప్రదాయాలుచూసినా మానవునికి అత్యంత విలువైనది మనిషి జీవితంలో చిట్టచివరి ఘట్టమైన అంత్యక్రియలు.అటువంటి అంత్యక్రియలకు కాసంత భూమి కేటాయించు కోవడానికి నోచుకోలేకపోయింది మండల మేజర్ పంచాయతీ.నల్లచెరువు మండల కేంద్రం మేజర్ పంచాయతీ వ్యాప్తంగా సుమారు 87శాతం హిందువులు ఉన్నారు.కానీ మండల కేంద్రంలో ఎక్కడ కానీ హిందువులకు ప్రత్యేక శ్మశాన వాటిక ఏర్పాటు చేయకపోవడం అధికారులు,పాలకుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా కనిపిస్తోంది.మండల ప్రజలు సొంత భూమి కలిగిన వారైతే వారి భూములలో అంతక్రియలు జరుపుకుంటారు. మరి భూమి లేని వారి పరిస్థితి ఏంటని మండల హిందువులు తీవ్ర ఆవేదన



చెందుతున్నారు.ఎన్నికల సమయంలో అది చేస్తాం ఇది చేస్తామని వేదికలెక్కి గగ్గోలు పెట్టే నాయకులు గెలిచిన తర్వాత ప్రజా సమస్యల పరిష్కారాన్ని పక్కనబెట్టి తమ సొంత పనులకు అధికారాన్ని ఉపయోగించుకుంటున్నారని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు .ఎన్నో ప్రభుత్వాలు మారినా ఎంతో మంది నాయకులు మారిన మండల కేంద్రంలో హిందువులకు ప్రత్యేక స్మశాన వాటికకు కొంత భూమిని కేటాయించడానికి ఏ నాయకుడు ఏ ఒక్క అధికారులు ముందుకు రాకపోవడం ఏంటని మండలంలో చర్చనీయాంశంగా మారింది.ఈ విషయమై హిందువులు ఎన్నోసార్లు ప్రత్యేక స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు వినతి పత్రాలను సమర్పించినప్పటికీ ఎవరు కూడా పట్టించుకున్న పాపాన పోలేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గతంలో భాజాపా నాయకుల ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమాలలో పలు మార్లు అధికారులకు వినతి పత్రం సమర్పించారు.అనంతరం నల్లచెరువు మండలానికి రియల్ ఎస్టేట్ బిల్డర్ పాలెం సుధాకర్ తన సొంత నిధులు ఖర్చుపెట్టి స్మశానవాటికను ఏర్పాటు చేయిస్తానని మండల ప్రజలకు హామీ ఇచ్చారు.తదనంతరం నియోజకవర్గంలో జరిగిన రాజకీయ పరిణామాల కారణంగా ఆయన ఇచ్చిన హామీ అలానే ఉండిపోయింది.స్పందన కార్యక్రమాలలో బీజేపీ నాయకులు సమర్పించిన అర్జీలకు మాత్రం అధికారుల నుండి స్పందన కరువైంది.అనంతరం కూటమి ప్రభుత్వంలో అయినా అధికార ప్రజా ప్రతినిధులు హిందూ స్మశాన వాటికకు ప్రభుత్వానికి సంబంధిన భూమిలో కొద్దిగా కేటాయిస్తారని ఆశతో మండల మేజర్ పంచాయతీ ప్రజలు ఎదురుచూస్తున్నారు.ఏది ఏమైనప్పటికీ అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు,అధికారులు స్పందించి హిందువులకు స్మశానవాటికను ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. గ్రామాల అభివృద్దే ధ్యేయంగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంలోనైనా మండల హిందూ సోదరుల స్మశాన వాటికకు స్థలం కేటాయిస్తారో లేదు చూడాల్సిందే.

## వైభవంగా గౌసేపాకు దర్గాలో తహలీల్ ఫాతిహా కార్యక్రమం



సిద్దవటం, మండలం విలేకరి జాకీర్ హుస్సేన్, ( శుభోదయం న్యూస్) : సిద్ధవటం ఎగువపేట మైనార్టీ కాలనీలో వెలసిన గౌసపాకు దర్గాలో మూడవరోజు తహలీల్ కార్యక్రమం వైభవంగా ముగిసింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గౌస్ బాషా మాట్లాడుతూ ప్రతి ఏడాది ఆనవాయితీగా గౌసేపాక దర్గాలో జండా ఊరేగింపు గంధము ఉరుసు, చేస్తామన్నారు, అనంతరం మైనార్టీ కాలనీలోని మహిళలు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని దర్గాలో టెంకాయలు సమర్పించి ఫాతిహా నిర్వహించారు, దర్గా కమిటీ సభ్యులు గౌస్ మోదీన్ దర్గాలో ఫాతిహార్ నిర్వహించి భక్తులందరికీ తీపి పదార్థములు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు గౌస్ బాషా ఆరిఫ్ జాఫర్, మస్తాన్, హైదర్, అమీర్ భాష, అహమ్మది, మరికొందరు పాల్గొన్నారు.

## వెలిగే కార్తీకదీపం.. ఉప్పొంగే భక్తి పారవశ్యం



రెంటచింతల, మండల రిపోర్టర్– శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): శివ కేశవులకు ప్రీతికరం, మహిమాన్వితమైన పవిత్ర కార్తీక మాసం పురస్కరించుకొని మండలంలోని శివాలయాలు పరమేశ్వరుని నామస్మరణతో మార్మోగుతున్నాయి. ఈ మాసంలో దీపారాధనకు విశేష ప్రాధాన్యం ఉంది. అన్ని ఆలయాలు, నది తీరాల్లో, ఇళ్లలో సైతం దీపాలు వెలిగించడం పుణ్యప్రదమని కార్తీక పురాణం చెబుతోంది. దీప దర్శనం, దీప దానం, దీప ప్రకాశనం అనే ఈ మూడు ఈ మాసంలో ఎంతో పుణ్యాన్నిస్తాయని భక్తుల విశ్వసిస్తారు. 'దీపం జ్యోతి పరబ్రహ్మం'అంటే దీపమే దైవ స్వరూపమని అర్థం. అందుకే లోకాల్లో చీకట్లను తొలగించే దీపారాధనకు ప్రాధాన్యత ఉంది. మహిళలు ఇంటి లోగిళ్ళలో కార్తీక దీపాలు వెలిగించారు. అలాగే వివిధ శివాలయాల్లో మహిళలు దీపాలు వెలిగించి పరమేశ్వరుని ప్రార్థించారు.




మహిళా భక్తులు తెల్లవారుజామువనే అభ్యంగన స్నానాలు ఆచరించి తమ ఇళ్లలో పూజలు నిర్వహించి శివాలయాలకు చేరుకున్నారు. ఉపవాసాలతో పరమశివునికి దీపారాధన చేసి ప్రత్యేక పూజలు చేశారు. కార్తీక పురాణాన్ని భక్తి ప్రపత్తులతో పఠించారు. సాయంత్రం ఆలయ ఆవరణలో కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు వెలిగించిన దీప కాంతులతో ఆలయ పరిసరాలు కార్తిక శోభతో వెలుగొందాయి. మండలంలోని ప్రాచీన శైవక్షేత్రం సత్రశాలలోని గంగా భ్రమరాంబిక సమేత మల్లికార్జున ఆలయంలో కార్తీక పూజలు విశేషంగా జరుగుతున్నాయి. భక్తులకు నెల రోజులపాటు ఆలయ ధర్మకర్త మండలి ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమం జరుగుతోంది. రెంటచింతలలోని శివాలయం, రెంటాల లోని చెన్నకేశవ ఆలయం, తుమృకోట ఆలయాల్లో విష్ణుమూర్తికి ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి.

## భుజంగేశ్వరుని సన్నిధిలో భీమా నాయక్



ప్రకాశం జిల్లా బ్యూరో – చంద్ర (శుభోదయం న్యూస్): అన్ని మాసాలలోకెల్లా కార్తీక మాసం ఉత్తమమైనదిగా పరిగణిస్తారని, ఈ మాసంలో భక్తులు శివకేశవులను పూజించి పూజించి వారి అనుగ్రహానికి పాత్రులు అవుతారని పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్ అన్నారు. శనివారం కార్తీక మాసం ప్రారంభం మొదటి రోజున కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని ఎంతో విశిష్టత కలిగిన పురాతనాలయం శ్రీ మదన వేణుగోపాలస్వామి, శ్రీ వల్లి సమేత భుజంగేశ్వర స్వామి,శ్రీ వరదరాజుల స్వామి, నవగ్రహాల వద్ద ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మహంకాళి శివప్రసాద్, ఆలయ





నిర్వాహకులు భీమా నాయక్ కు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివార్ల శేష వస్త్రం తో సన్మానించి తీర్థప్రసాదాలు, వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో డివి మనోహర్, కావిటి సుబ్బయ్య, సత్యనారాయణ, సరాబు చంద్ర, దేవాదాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హాస్యను ఆశీర్వదించిన యారవ, బొల్లా



ప్రకాశం జిల్లా బ్యూరో – చంద్ర (శుభోదయం న్యూస్): నూతంగి శ్రీకాంత్ స్రవంతి దంపతుల కుమార్తె హాస్య ఓణీల వేడుక కర్నూలు పట్టణంలోని స్థానిక కళ్యాణ మండపం నందు వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు లు హాజరై హాస్య ను అక్షింతలతో ఆశీర్వదించారు.ఈ వేడుకలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో

## ఉన్న కార్యకర్తలకు అండగా మేకపాటి కుటుంబం ఉంటుంది



మేకపాటి రాజగోపాల్ రెడ్డి (ఉదయగిరి వైసీపీ ఇన్చార్జ్)ప్రకాశం జిల్లా బ్యూరో – చంద్ర (శుభోదయం న్యూస్):ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలంలోని యర్రం రెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ వైసీపీ సీనియర్ నాయకులు, మేకపాటి కుటుంబానికి విధేయులు నాదెండ్ల పెద్ద రంగయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆయన కుటుంబ సభ్యులను ఆదివారం ఉదయగిరి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి,వైసీపీ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నాదెండ్ల పెద్ద రంగయ్య మరణం తీరని లోటుని పార్టీ కోసం ఎంతో కష్టపడే వారిని మొదటి నుంచి మేకపాటి కుటుంబానికి ఆయన విధేయుడు అని అన్నారు. ఈ సందర్భంగా మేకపాటి మాట్లాడుతూ ఆయన కుటుంబ సభ్యులకు మేకపాటి కుటుంబం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్నివేళ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అధికారం ఉన్నా లేకున్నా వైసిపి నాయకులకు కార్యకర్తలకు మేకపాటి కుటుంబం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎలక్ట్రికల్ సైకిల్ ను అందజేసిన (విపిఆర్) వేమిరెడ్డి



ప్రకాశం జిల్లా బ్యూరో– చంద్ర (శుభోదయం న్యూస్): వి పి ఆర్ (వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి)అంటేనే సేవ, సహాయం అన్నట్లు ప్రతి ఒక్కరికి గుర్తొస్తుంది. విపిఆర్ సేవలు జిల్లా వ్యాప్తంగా అందరికీ సుపరిచితమే. విపిఆర్ అందిస్తున్న సేవల్లో భాగంగా నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం ఉదయగిరి మండలం సంజీవ రాజు పల్లి గ్రామానికి చెందిన బడబాగ్ని కేశవరాజు కు ఎలక్ట్రికల్ సైకిల్ ని అందించి ఆయన దానగుణాన్ని మరొకసారి చాటుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రికల్ సైకిల్ ఒకసారి చార్జింగ్ చేసుకుంటే సుమారు 60 నుంచి 70 కిలోమీటర్లు ప్రయాణం చేయవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వరికుంటపాడు జడ్పిటిసి రావెళ్ల నాగేంద్ర, సిద్దు రమణారెడ్డి ,సిద్దు సుబ్బారెడ్డి పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## టంగుటూరులో జరిగిన సిపిఎం ఏరియా కమిటీ సమావేశం!



టంగుటూరు మండల రిపోర్టర్ వెంకటేశ్వర్లు (శుభోదయం న్యూస్) :– సిపిఎం టంగుటూరు ఏరియా (టంగుటూరు సింగరాయకొండ జరుగుమల్లి) మండలాల సమావేశం ఆదివారం టంగుటూరులో జరిగింది. ముందుగా పతాకావిష్కరణ గావించారు. తదనంతరం వక్తలు మాట్లాడుతూ టంగుటూరుకు సమీపంలో గల రాగాయగుంటకు సంబంధించిన 26 ఎకరాల భూమిని త్రవ్వి మంచినీటి చెరువుగా మార్చి ప్రజలకు త్రాగునీటికి శాశ్వత పరిష్కారం చూపాలని స్థానిక సెంటర్లో రైల్వే గెట్ పై ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని



అదేవిధంగా జిల్లలమూడి వద్ద ఇసుక మేటను తొలగించి 9 చెరువులకు నీరు అందించాలని చింతలపాలెం వద్ద ఇసుక తోలకాన్ని ఆపి వరద ముంపు నుండి గ్రామాన్నీ కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. తదనంతరం నూతన ఏరియా కమిటీ ఎంపిక జరిగింది. కన్వీనర్ గా టి రాము సభ్యులుగా మోజస్ వెంకట్రావు సింగయ్య మీరస్లను ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కంకనాల ఆంజనేయులు జి శ్రీనివాసులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆకుపాటి, నీరుకట్టు ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో టిడిపి యువ నాయకులు, ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్, టిడిపి నాయకులు నీరుకట్టు నాయిబ్ రసూల్ ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం 100 రూపాయల సభ్యత్వ రుసుముతో రెండు సంవత్సరాలపాటు ఐదు లక్షల ఇన్సూరెన్స్ ఉంటుందని వారన్నారు. ఈ అవకాశాన్ని టిడిపి కార్యకర్తలు, నాయకులు, సానుభూతిపరులు వినియోగించుకోవాలని వారు సూచించారు. పట్టణంలో బూత్ ఇన్చార్జిల ఆధ్వర్యంలో, టిడిపి నాయకుల ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు వేగంగా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ మిట్టపాలెం నారాయణస్వామి సన్నిధిలో బోయళ్ళ, వరికూటి ప్రత్యేక పూజలు



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం సి ఎస్ పురం మండలంలోని మిట్టపాలెం గ్రామంలో వెలసి ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశ్రీ నారాయణస్వామి ఆలయంలో ఆదివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన సి ఎస్ పురం మాజీ సింగిల్ విండో చైర్మన్,



ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి బోయళ్ళ నారాయణరెడ్డి, టిడిపి యువ నాయకులు వరికూటి హనుమంతరావు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి శేష వస్త్రంతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు, భక్తులు పలువు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం చేసిన నిందితుని అరెస్ట్ : ఎస్ఐ

పుల్లలచెరువు, మండల రిపోర్టర్ - లక్ష్మణ్(శుభోదయం న్యూస్): పుల్లలచెరువు మండలములోని చాపలమడుగు. ఎస్సి కాలనీ నందు ముద్దాయి అయిన చల్లగుండ్ల సామ్రాజ్యం తండ్రి చిన్న ఏసు అలియాస్ రోగయ్య అను వ్యక్తి తన భార్య చల్లగుండ్ల ఎస్తేరు రాణి పై గొడ్డలితో కొట్టి హత్యాయత్నం చేసి గాయ పరచగా, ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు పుల్లలచెరువు పోలీస్ స్టేషన్ ఎస్. ఐ యల్..సంపత్ కుమార్ హత్యాయత్నం కేసు నమోదు చేసి, దర్యాప్తు అనంతరం ఆదివారం ఉదయం 10. గంటల30నిమిషాలకు చాపల మడుగులో ముద్దాయి చల్లగుండ్ల సామ్రాజ్యం తండ్రి చిన్న ఏసు అలియాస్ రోగయ్య అతని ఇంటి వద్ద పోలీసులు అరెస్ట్ చేసి మార్కాపురం కోర్టులో హాజరు పరిచారు అతనికి కోర్టు రిమాండ్ విధించినారు.

## జూదదారులు అరెస్ట్ : నగదు స్వాధీనం



నెల్లూరు జిల్లా (శుభోదయం ప్రతి నిధి శివాజి ): సైదాపురం మండల పరిధిలో జూద క్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ క్రాంతి కుమార్ హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆదివారం మండలం లోని ఊటుకూరు గ్రామంలోని డంపింగ్ యార్డ్ లో జూద స్థావరంపై ఆకస్మిక దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.5,920 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## సిద్ధవటం మండలంలో ప్రారంభమైన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



సిద్ధవటం, మండలం విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ సుగవాసి బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో సిద్ధవటం మండలం టక్కోలి గ్రామ పంచాయతీ హరిజనవాడ నందు నేడు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించటం జరిగినది,ఈ కార్యక్రమం వద్దకు స్వచ్ఛందంగా అనేక మంది కార్యకర్తలు, మరియు ప్రజలు ఉత్సాహంగా యువకులు, మహిళలు,పెద్ద ఎత్తున సభ్యత్వాలు చేసుకోవటం జరిగినది. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి అండ్లూరి నాగముని రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గౌరవ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడి మరియు యువనేత మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ బాబు ఆలోచనలతో కార్యకర్తలకు వెన్ను దన్నుగా నిలబడాలనే ఉద్దేశ్యంతో సభ్యత్వ నమోదు చేసిన ప్రతి కార్యకర్త కు ప్రమాద భీమా క్రింద మరణించిన కార్యకర్తలు 5 లక్షల రూపాయలు ఇన్సూరెన్ మరియు మట్టి ఖర్చుల క్రింద మరణించిన కుటుంబానికి తక్షణ సహాయంగా 10 వేల రూపాయలు అందే విధంగా చేయటం ఎంతో గొప్ప కార్యక్రమం అని ఇటువంటి కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములుగా చేరి తెలుగుదేశం పార్టీ కుటుంబంలో సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చిన్నపరెడ్డి, శ్రీను, శంకర్, తదితర కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రి నాదెండ్లతో కలిసిన అతికారి దినేష్



సిద్ధవటం, మండల విలేకరి - జాకీర్ హుస్సేన్ ( శుభోదయం న్యూస్): ఈరోజు ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు నాదెండ్ల మనోహర్ గారిని రేణిగుంట విమానాశ్రయం లోమర్యాద పూర్వకంగా కలిసిన) రాజంపేట జనసేన పార్టీ సమన్వయ కర్త అతికారి దినేష్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజంపేట నియోజకవర్గ జనసేన నాయకులు కొట్టే శ్రీహరి,మస్తాన్ రాయల్ జనసైనికులు.ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ కి ప్రముఖ పుణ్యక్షేత్రం నందలూరు శ్రీ సౌమ్యనాథ, స్వామి చిత్ర పటాన్ని, అందజేయడం జరుగింది.

## అక్రమ మద్యం బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు....!

### సింగరాయకొండ ఎస్సై బి మహేంద్ర ...




సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నూతన మద్యం విధానానికి సింగరాయకొండ పరిధిలో ఎవరయినా, అక్రమ మద్యం, బెల్ట్ షాపులు నిర్వహించినా క్రిమినల్ చర్యలు తప్పవని ఎస్సై బి మహేంద్ర హెచ్చరించారు. ఆమేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రభుత్వం చేపట్టిన పార దర్శక మద్యం విధానం అమలులోకి వచ్చిన సందర్భంగా ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించక తప్పదు అన్నారు. ప్రభుత్వం నిర్వహించిన వేలం లో మద్యం దుకాణాలు పొందిన వారు వారి పరిధిలో వారు తప్పక నిబంధనలు పాటించాలని నిబంధనలకు భిన్నంగా వ్యవహరిస్తే అక్రమ ఎక్సైజ్ చట్టం తో పాటు నూతన క్రిమినల్ చట్టం ప్రకారం శిక్షార్హులు అవుతారని ఎస్సై తెలిపారు . ఎవరయినా బెల్ట్ షాపులు నిర్వహించినా అక్రమ మద్యం చెలామణి చేసినా వారి పై క్రిమినల్ చర్యలు ఉంటాయని ఎస్సై తెలిపారు . గ్రామాల లో ఎక్కడైనా మద్యం బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నా, అక్రమ మద్యం నిల్వలు ఉంచి లావాదేవీలు చేస్తున్నా ప్రజలు పోలీసులు కి సమాచారం ఇవ్వాలని అక్రమ మద్యం చెలామణి అరికట్టేందుకు సహకరించాలని ప్రజలను పోలీస్ లు కోరారు. జిల్లా పోలీస్ అధికారుల ఆదేశాలతో నిఘా ముమ్మరం చేశామని ఆయన పేర్కొన్నారు. ప్రజల సహకారం కూడా అవసరం అని దాన్ని గుర్తు పెట్టుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

## తిమ్మారెడ్డి లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం సొసైటీ చైర్మన్ పటేల్ సాయిలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య, ( శుభోదయం న్యూస్):- ఎల్లారెడ్డి మండలంలోని వెలుట్ల సొసైటీ పరిధిలోని తిమ్మారెడ్డి, తిమ్మారెడ్డి తండాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన వెళ్ళుట్ల సొసైటీ చైర్మన్ పటేల్ సాయిలు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ తోపాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా, సొసైటీ డైరెక్టర్లతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ వెల్లుట్ల సొసైటీ చైర్మన్ పటేల్ సాయులు శాలువులతో సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను దళారులకు విక్రయించి పూర్తిగా నష్టపోతున్నారనే ఉద్దేశంతో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తుందన్నారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించుకోవాలని తెలిపారు. కల్లాల వద్దకే వచ్చి ధాన్యం కొనుగోలు చేస్తున్నదని చెప్పారు. ప్రభుత్వం ఏ రకం ధాన్యం రూ.2320, బి రకం ధాన్యానికి 2300ల ధర అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ పటేల్ సాయిలు, డైరెక్టర్ గంగారెడ్డి, తిమ్మరెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి , కిష్టా రెడ్డి, గంగారెడ్డి, తిమ్మరెడ్డి గ్రామ మాజీ ఉప సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సొసైటీ డైరెక్టర్లు, సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య కార్మికులకు గుర్తింపు కార్డులు అందజేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య, ( శుభోదయం న్యూస్):- లింగంపేట మండలంలోని మేంగారం గ్రామానికి చెందిన మత్స్యకారులకు ఆదివారం ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు చేతుల మీదుగా నూతనంగా ఏర్పాటుచేసిన మచ్చ పారిశ్రామిక సహకార సంఘం ధ్రువపత్రాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా మత్స్య కార్మికులకు అందజేశారు. అదేవిధంగా గుర్తింపు కార్డులను అందజేశారు. నూతనంగా ఏర్పడిన మత్స్య పరిశ్రమకు సహకార సంఘం తన వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం మత్స్యకారులు ఎమ్మెల్యే శాలువా కప్పి పూల గుచ్చం అందజేశారు. జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతికి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని అన్ని విధాలుగా ఆదుకుంటారని ప్రభుత్వం మత్స్యకారులకు పెద్దపీట వేసిందన్నారు.

## జాతీయ క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి, (శుభోదయం న్యూస్) గోదావరిఖని బాలికల ఉన్నత పాఠశాల నుండి జాతీయ వాలీబాల్ పోటీలకు ఎంపికైన పల్లె విగ్నేశ్వరి మరియు ఎర్రం రాజకుమారులను స్థానిక ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజు ఠాకూర్ అభినందించారు. గత నెల 28 29 30 తేదీలలో పెద్దపల్లి జిల్లా గోదావరిఖని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ బాల బాలికల వాలీబాల్ పోటీలలో స్థానిక విద్యార్థులు మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించి జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల ఎమ్మెల్యే వారిని ప్రత్యేకంగా అభినందిస్తూ వారికి తగిన ప్రోత్సాహాన్ని అందిస్తానని ఎప్పుడైనా తనను కలువ వచ్చని తెలియజేశారు. పాఠశాలలో విద్యార్థులకు క్రీడలకు తగిన సమయాన్ని ఇస్తూ వారి నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి ప్రోత్సహిస్తున్న ప్రధానోపాధ్యాయులు జింక మల్లేష్ గారిని మరియు రాష్ట్రస్థాయి పోటీలను పట్టణంలో ఘనంగా నిర్వహించిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కనుకుంట్ల లక్ష్మణ్ లను ప్రత్యేకంగా అభినందించారు.

## పేకాట సవరాలపై పోలీసులు దాడులు

### రూ.14,150 నగదు స్వాధీనం-6 మంది అరెస్ట్ : టూ టౌన్ సీఐ రెడ్డప్ప

ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్): పట్టణంలోని 2 టౌన్ పరిధిలోని తారకరామాపురం శివారులో రాబడిన రహస్య సమాచారం మేరకు పేకాట ఆడుతున్న స్థావరాలపై ధర్మవరం టూ టౌన్ సిఐ రెడ్డప్ప తన సిబ్బందితో వెళ్లి దాడులను నిర్వహించారు. అక్కడ పేకాట ఆడుతున్న ఆరు మందిని అరెస్టు చేయడంతో పాటు రూ.14,150 లను నగదును స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి కోర్టుకు తరలించడం జరిగిందని వారు తెలిపారు.

## సెంట్రల్ అర్మడ్ పోలీస్ ఫోర్స్ (సి ఏ పి ఫ్ )లో ఉద్యోగం సాధించిన వందన సోదరి కి ఆత్మీయ చిరు సత్కారం



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి,( శుభోదయం న్యూస్):ప్రతి రోజు నిత్యం గ్రౌండ్ లో రన్నింగ్ ప్రాక్టీసు చేస్తూ 2022 నుండి ప్రిపేర్ అయి రెండు సార్లు విఫలమైన పట్టుదలతో సాధిస్తే దేనినైనా సాధించవచ్చు అంటూ నిరూపించి నేడు సెంట్రల్ అర్మడ్ పోలీస్ ఫోర్స్ లో ఉద్యోగం సాధించిన శుభ సందర్భంగా వందన కు వాకర్స్ సభ్యులు శుభాకాంక్షలు తెలుపుతూ ఈ రోజు స్థానిక పీజీ కాలేజ్ గ్రౌండ్లో పీజీ కాలేజ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వందన ను ఘనంగా సత్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ భాద్యులు గడ్డం మధు, యోగ గురువులు అన్నపూర్ణ, శంకర్ గౌడ్, నర్సింగ్, హెడ్ కానిస్టేబుల్ సురేందర్,నూతి తిరుపతి, రాజన్న, రఫిక్,అశోక్ గౌడ్,శంకర్,ప్రభాకర్, తిరుపతి, గోపాల్ రెడ్డి, భూమేష్,శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి,కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



## కార్తీక మాసం ఆరంభం సంధర్భంగా శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంగంపేట మాజీ సర్పంచ్ మాచబోయిన మల్లేశం



జిన్నారం( శుభోదయం న్యూస్):జిన్నారం మండలం మంగంపేట గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ ఆలయాన్ని దర్శించుకున్న మంగంపేట గ్రామ మాజీ సర్పంచ్ దంపతులు ఈరోజు మంగంపేట గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి అమ్మ వారిని దర్శించుకుని గ్రామ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని కోరుకున్న మంగంపేట మాజీ సర్పంచ్ మాచ బోయిన మల్లేశం.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని మరియు ఆ యొక్క అమ్మవారి కృప గ్రామ ప్రజలందరి పైన ఉండాలని ఆయన అమ్మవారిని వేడుకోవడం జరిగింది.

## బీరంగూడ గుట్టపై నిర్మిస్తున్న పద్మశాలి భవనంకు వీరాళం అందజేత





అమీన్పూర్: ( శుభోదయం న్యూస్):అమీన్పూర్ మండలం బీరంగూడ గుట్టపైన నిర్మిస్తున్న బీరంగూడ పద్మశాలి భవనం కొరకై ఈర్ల రాజు ముదిరాజ్ తన వంతు సహాయం గా 25000.ఇరవైఐదువేల రూపాయలు శ్రీ భావనా ఋషి పద్మశాలి సంగం నాయకులకు ఇవ్వడం జరిగింది. సంఘం నాయకులు ఈర్ల రాజ్ ముదిరాజును సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు అదేల్లి రవీందర్ మరియు పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఒడిశా వాసులతో కలిసి దీపావళి వేడుకలు

### కాళీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన మాదిరి ప్రిథ్వీరాజ్





పటాన్చెరు:( శుభోదయం న్యూస్):ఎం డి ఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్, బీఆర్ఎస్ యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ ఒడిశా వాసులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. పటాన్ చెరు పట్టణంలోని గౌతమ్ నగర్ లో నిర్వహించిన సంబరాల్లో భాగంగా ఆయన కాళీ మాత విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వయంగా భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు.

## 12 వ ని వెంటనే ప్రకటించాలి : యుటిఎఫ్. డిమాండ్




ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ - గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్): 12వ పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సెట్టిపి జయచంద్రారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగాధర్మవరం పట్టణంలోని స్థానిక యుటిఎఫ్ కార్యాలయం నందు ధర్మవరం, అర్బన్, మరియు రూరల్ కమిటీల ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధులు గా జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయ చంద్రా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ లు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ యుటిఎఫ్ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 10 వ తేదీన కదిరి లో జిల్లా స్వర్ణోత్సవ మహా సభలు చేసుకుంటున్నామని, అందులో భాగంగా నేడు మండల కమిటీలు ఎన్నికల అధికారి రామకృష్ణ నాయక్ అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది అని తెలిపారు. ఎన్నికల పరిశీలకులుగా.మల్లేశు, పెద్దకోట్ల సురేష్ హాజరు కావడం జరిగిందన్నారు.ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ కోసం యూటీఎఫ్ ఎంతో పోరాటం చేసిందని, ప్రభుత్వ బడులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి దాదాపు 5 నెలలు కావస్తున్నా ఉద్యోగ ఉపాధ్యాయుల కు ప్రకటించలేదు. కాబట్టి 12 వ పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలి అని,ఉపాధ్యాయులకు 20వేల కోట్ల బకాయిలు చెల్లించాల్సింది ఉందని, కేవలం 350 కోట్లు మాత్రమే చెల్లించారని తెలిపారు. మున్సిపల్ ఉపాధ్యాయులు సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, పిఆర్సి కమిషన్ వేసి %× =% 30 శాతం వెంటనే ప్రకటించాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, బకాయిలు ఉన్న పీఎఫ్, ఏపీజేఎల్ఐసి చెల్లించాలని.ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఎన్నికైన నూతన సభ్యులు ఉపాధ్యాయ సమస్యల పట్ల విద్యారంగ పరిరక్షణకై తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. వివిధ మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ధర్మవరం పట్టణ నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా జింక హరికృష్ణ, పోసా సాయి గణేష్, ధర్మవరం రూరల్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎం ఆంజనేయులు, జనార్ధన్ బాబు ఎన్నికయ్యారు అని తెలిపారు. అలాగే ధర్మారం అర్బన్ గౌరవాధ్యక్షులుగా రామకృష్ణ నాయక్,ఉపాధ్యక్షులుగా ఆంజనేయులు, ఉపాధ్యక్షురాలుగా లతా దేవి, కోశాధికారిగా రామాంజనేయులు, జిల్లా కౌన్సిలర్లుగా మేరీ వర కుమారి, మణిమాల ,లక్ష్మయ్య ,రాంప్రసాద్, ధర్మవరం రూరల్ గౌరవ అధ్యక్షులుగా పూజారి విజయభాస్కర్, ఉపాధ్యక్షురాలుగా తులసి, ఉపాధ్యక్షులుగా వెంకట కిషోర్, కోశాధికారిగా అమర్ నారాయణరెడ్డి తదితరులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని తెలిపారు.

## బీసీ కమిషన్ ముందు మన వాదనలను వినిపిద్దాం



ఖమ్మం జిల్లా ప్రతినిధి -వేల్పుల మురళి (శుభోదయం న్యూస్) : ఖమ్మంలోని జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూడేపల్లి కృష్ణమాచారి తో కలిసి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు . ఈ సమావేశంలో 5వ తారీఖు నాడు బీసీ కమిషన్ ముందు ఉంచవలసిన అంశాలపై చర్చించారు . అనంతరం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 5న బీసీ కమిషన్ చైర్మన్ మరియు సభ్యులు ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా ఖమ్మం కలెక్టరేట్ లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు సమావేశాన్ని నిర్వహిస్తారని అన్నారు . కావున ఈ సమావేశాని జిల్లాలో ఉన్న బీసీ కులాల అన్నదమ్ములు , మేధావులు సద్వినియోగం చేసుకొని దశాబ్దాలుగా సామాజికంగా ఆర్థికంగా , విద్యాపరంగా , ఉపాధి రాజకీయ రంగాల్లో బీసీ వర్గాలకు జరుగుతున్నటువంటి అన్యాయాలపై పెద్ద ఎత్తున మన వాదనలను వినిపించాలని వారి పేర్కొన్నారు . కాబట్టి ఖమ్మం జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున బీసీ రాజకీయ , ఉద్యోగ , మేధావి వర్గం తరలి రావాలని నారాయణవరపు శ్రీనివాస్ పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగన్న , బోయిన పుల్లారావు , ఖమ్మం జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు సుగుణ , జిల్లా ఉపాధ్యక్షులు మల్లెలి శ్రీనివాస్ , ఖమ్మం నగర అధ్యక్షులు గద్దె వెంకట్రామయ్య , టౌన్ ప్రధాన కార్యదర్శి కేతన బోయిన నాగేశ్వరరావు, పామర్తి నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావుతో పాటుగా వివిధ సంఘాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.


## కడప జిల్లా విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ ఉద్యోగుల జేఏసీ ఏకగ్రీవం

### జిల్లా అధ్యక్షుడిగా జి సురేంద్ర ప్రధాన కార్యదర్శిగా వెంకటసుబ్బయ్య అదనపు ప్రధాన కార్యదర్శిగా కృష్ణ చైతన్య



కడప జిల్లా, (శుభోదయం న్యూస్): రాష్ట్ర అసోసియేషన్ అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ జాయింట్ సెక్రెటరీ వినోద్ పరిధిలో జరిగిన ఎన్నిక కడప జిల్లాలోని ప్రెస్ కాన్ఫరెన్స్ హాల్ పక్కన ఉద్యాన కార్యాలయంలో గ్రామ ఉద్యాన సహాయకులు సమావేశం నిర్వహించారు జిల్లాలో గ్రామ హార్టికల్చర్ ఉద్యోగులు ఎన్నిక ఏకగ్రీవం జరిగింది విలేజ్ హార్టికల్చర్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఎన్నిక ఏకగ్రీవం జరిగినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ తెలిపారు హార్టికల్చర్ అసిస్టెంట్ ఉద్యోగులు అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు ఈసీ మెంబర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షుడిగా జి సురేంద్ర ప్రధాన కార్యదర్శిగా వెంకటసుబ్బయ్య ట్రెజరర్ గా సందీప్ జాయింట్ సెక్రెటరీగా తిరుమలేష్ ఆర్గనైజేషన్ సెక్రటరీగా మహేష్ నాయక్ ఇంతియాజ్ ను ఉద్యోగులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అనంతరం ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ హార్టికల్చర్ ఉద్యోగుల సమస్యల తరఫున కృషి చేస్తామన్నారు ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ రవిచంద్ర



హన్మకొండ, (శుభోదయం న్యూస్): రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు డాక్టర్ నికితారెడ్డి -డాక్టర్ అవినాష్ రెడ్డిలకు తన ఆశీస్సులు అందజేశారు.రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి-సుజాతల చిన్న కూతురు నికితారెడ్డి పెళ్లి అవినాష్ రెడ్డితో హన్మకొండ మడికొండలోని సత్యసాయి కన్వెన్షన్ హాలులో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ పెళ్లికి ఎంపీ రవిచంద్ర హాజరై అక్షింతలు వేసి,పుష్పగుచ్ఛమిచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు ఎంపీ వద్దిరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, మరియు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## తెలంగాణ చేనేత ఐక్య వేదిక జిల్లా సహాయ కార్యదర్శి గా బూర్ల శ్రీనివాస్ నియామకం



గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్,(శుభోదయం న్యూస్) తెలంగాణ చేనేత ఐక్య వేదిక జిల్లా నూతన కార్యవర్గం లోకి పెద్దపల్లి జిల్లా లక్ష్మీపురం గ్రామానికి చెందిన పద్మశాలి సంఘం నాయకులు సమాజ సేవలో ముందుండి నడిపించే సేవా గుణం కలిగిన గౌ బూర్ల శ్రీనివాస్ ని రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రాపోలు వీర మోహన్ ఆదేశం మేరకు తెలంగాణ చేనేత ఐక్య వేదిక జిల్లా సహాయ కార్యదర్శి గా నియమిస్తూ ఉత్తర్వులు ఇస్తున్నాను. ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుంది పద్మశాలి జాతీయ చైతన్యం కోసం చేనేత కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాలని, చేస్తారనిఆశిస్తూ మీకు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు.

## సోషలిస్టు సమాజంకై పోరాడుదాం! అమరుల త్యాగాలను ఎత్తి పడదాం




గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్,(శుభోదయం న్యూస్) భూమి భుక్తి ఈ దేశ విముక్తి కోసం పోరాడి అమరులైన వీరులను స్మరించుకుంటూ నవంబర్ 1 నుంచి 9 వరకు సంస్మరణ సభలు జరపమని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగాతేది 03:10:2024 నాడు రామగుండం హౌసింగ్ బోర్డు కాలనీ వద్ద ఉన్న




అమరుడు కత్తేరమల్ల పోచన్న స్మారక స్థూపం వద్ద జరిగిన సభకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కామ్రేడ్ గూడూరి వైకుంఠం అధ్యక్షత వహించగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్ మాట్లాడుతూ అమరవీరులు చూపిన బాటలో పయనిస్తూ ఎర్రజెండాను మరింత ఎరుపెక్కి విధంగా మనమందరం పనిచేయాలని అలా పని చేసినప్పుడే మనం అమరవీరులకు ఇచ్చే గౌరవం అని అన్నారు. అమరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు ఉదృతం చేయాల్సిన సమయం వచ్చిందని వారి ఆశయ సాధన కోసం నిరంతరం విప్లవ బాటలో పేదల రాజ్యం కోసం పోరాటం చేయడమే వారికి మనమిచ్చే నిజమైన నివాళి అని వారన్నారు. అమరుల ఆశయ సాధన కోసం మనమందరం పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్ , అంతర్గాం మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్న జిల్లా నాయకులు గూడూరి వైకుంఠం,మార్త రాములు గొల్లపల్లి చంద్రయ్య తీగుట్ల రాములు, పెంద్యాల ఓదెలు, కలువల రాయమల్లు,గుండ్ల పోశం తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సహకారంతోనే రాష్ట్ర అభివృద్ధి

### సకల ఉద్యోగుల వనసమారాధన రాష్ట్ర మంత్రులు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు




ఖమ్మం జిల్లా ప్రతినిధి - వేల్పుల మురళి (శుభోదయం న్యూస్): గొల్లగూడెం రోడ్డులోని చెరుకూరి వారి మామిడి తోటలో ఆదివారం తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ ఆఫీసర్స్, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్స్ (టి.జి.ఈ.జే.ఏ.సి.) ఆధ్వర్యంలో నిర్వహించిన సకల ఉద్యోగుల కార్తీక మాస వన సమారాధన, ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆత్మీయ అతిథులుగా హాజరు కాగా, ఉద్యోగుల ఐకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస రావు, చైర్మన్ మారం జగదీశ్వర్ ఆత్మీయ అతిథులకు శాలువాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, ప్రత్యేక రాష్ట్ర సాధనలో 204 ఉద్యోగ సంఘాలు ఏకధాటిగా పోరాటం చేశాయని, వీరి పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. మార్పు కావాలని ఇందిరమ్మ రాజ్యం



రావాలని ఉద్యోగుల కోరడంతో నేడు ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఏ ఉద్యోగి, మహిళా, రైతు, జర్నలిస్టులు వారి అభిప్రాయాన్ని స్వేచ్ఛగా తెలిపే అవకాశం లేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు అవుతుందని, ఉద్యోగులకు భరోసా కల్పించడమే కాకుండా ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని అన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో దుబారాలు చేయకుండా జాగ్రత్తగా ఖర్చు చేస్తూ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఉద్యోగస్తులకు సకాలంలో జీతాలు చెల్లించడంతో పాటు గత ప్రభుత్వం పెండింగ్ లో ఉంచిన డీఏ లను క్రమ పద్ధతిలో మంజూరు చేస్తామని అన్నారు. రాష్ట్రంలోని ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సీఎం చర్చించారని,



ఆర్థికేతర ఇబ్బందులను వచ్చే మార్చి లోపల పూర్తి చేస్తామని అన్నారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఉద్యోగులు సంతృప్తి చెందే విధంగా, వారి ముఖంలో చిరునవ్వు వచ్చే విధంగా నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులేని సమస్యలను ఈ సంవత్సరం క్యాలెండర్ మారే లోపల పరిష్కరించే బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు. గత ప్రభుత్వాలు ఖమ్మం జిల్లాను అశ్రద్ధ చేసిందని, ప్రస్తుత ప్రభుత్వంలో ఖమ్మం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఆనాటి ప్రభుత్వంలో ఉద్యోగులకు స్వేచ్ఛ, గౌరవం లేదని, అనేక ఇబ్బందులు పెట్టారని మంత్రి గుర్తు చేశారు.గతంలో టీచర్ల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించిందని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం పారదర్శకంగా టీచర్లకు బదిలీలు, పదోన్నతులు కల్పించిందని మంత్రి తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఏ ఉద్యోగిని ఎటువంటి ఇబ్బందులకు పెట్టదని తెలిపారు. కొంతమంది ప్రశాంత వాతావరణం పాడు చేసే విధంగా అపోహలు సృష్టిస్తున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల ఖాళీలను భర్తీ చేస్తూ ఉద్యోగులపై భారం తగ్గిస్తున్నామని అన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, ఉద్యోగులు కోరుకున్న మార్పు ప్రకారం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ముఖ్యమంత్రి ధైర్యం చేసి ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. బ్యాలెట్ పేపర్ లలో ప్రభుత్వ




ఉద్యోగులు స్పష్టమైన తీర్పు ఇచ్చారని, ప్రజల అవసరాలు గమనించే ఉద్యోగులు ఇచ్చిన తీర్పుగా ఇది భావిస్తామని, ప్రజల కష్టాలను తీర్చగలిగేది ఉద్యోగులు మాత్రమేనని అన్నారు. ప్రజలు తమకు జరిగే మంచిలో అధికారుల, ఉద్యోగుల పేర్లు శాశ్వతంగా గుర్తు పెట్టుకుంటారని మంత్రి తెలిపారు. ఉద్యోగుల కష్టాన్ని, త్యాగాలను ప్రభుత్వం గుర్తిస్తుందని అన్నారు. 40 సంవత్సరాలుగా తన హయాంలో పనిచేసిన అధికారుల కారణంగానే ప్రజలు తనను గుర్తు పెట్టుకున్నారని, రోడ్లు వేసిన, నీటిపారుదల పనులు జరిగిన, అభివృద్ధి కార్యక్రమాల్లో ఉద్యోగుల శ్రమ ఉందని అన్నారు. గత ప్రభుత్వ కాలంలో ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడ్డారని, పూర్వ వైభవం తీసుకుని రావడంలో ఉద్యోగులు దృష్టి సారించాలని అన్నారు. ఉద్యోగులకు రావాల్సిన ప్రతి అంశాన్ని అందించడం ప్రభుత్వ బాధ్యతని, బాకీలను దశల వారీగా చెల్లిస్తూ ఉద్యోగులకు న్యాయం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు ఉద్యోగులకు తెలుసని, పేద ప్రజలు, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూనే ఉద్యోగులు నిజాయితీగా పని చేసే శక్తిని ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.ఉద్యోగుల ఐకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస రావు మాట్లాడుతూ, గత 10 నెలల కాలంలో నిర్బంధ ప్రభుత్వం పోయి ప్రజాస్వామ్య ప్రభుత్వం వచ్చాక మన హక్కుల గురించి ప్రశ్నించే స్వేచ్ఛ మనకు లభించిందని, సీఎం మన సమస్యల పరిష్కారం కోసం మనతో సుదీర్ఘంగా చర్చించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అన్నారు. గత పది సంవత్సరాలలో ఉద్యోగుల జేఏసీ లేదని, సర్వీస్ రూల్స్ లేవని , ప్రశ్నిస్తే ప్రతిబంధకాలు, క్రిమినల్ కేసులు నమోదు చేశారని అన్నారు. రాబోయే మార్చి తర్వాత ఆర్థికపరమైన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారని, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశారని, దీపావళి తర్వాత ఆర్థికేతర సమస్యలు పరిష్కరించడంతో పాటు పెండింగ్ లో ఉన్న బకాయిలు చెల్లించాలని సీఎం ఆదేశించారని తెలిపారు. రైతులు, మహిళలతో పాటుగా ఉద్యోగులు కూడా ప్రభుత్వానికి ప్రాధాన్యమేనని సీఎం తెలిపారని, ప్రతి ఒక్కరితో చర్చించి ఇచ్చిన మాటలు అమలు చేస్తామని అన్నారు. ఉద్యోగుల ఐకాస రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ మాట్లాడుతూ... తెలంగాణ రావడానికి ఖమ్మం జిల్లా చైతన్యం కారణమని అన్నారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ ఉద్యోగ సంఘాల నాయకులతో చర్చించి సమస్యల పరిష్కారానికి సీఎం ముందుకు వచ్చారని అన్నారు. ఉద్యోసమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ కు కృతజ్ఞతలు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణతో పాటు ఆర్కెస్ట్రా, చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆహూతులను విశిష్టంగా అలరించాయి.జిల్లాలో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న అన్నం శ్రీనివాస రావును, వనజీవి రామయ్యలను, సీనియర్ సిటిజన్ రిటైర్డ్ ఉద్యోగులను ఉద్యోగ సంఘాల తరపున ఉద్యోగుల ఐకాస రాష్ట్ర చైర్మన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు వారిని సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, శాసనమండలి సభ్యులు ఏ. నర్సిరెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్, ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, టీజీఓ జిల్లా అధ్యక్షులు కస్తాల సత్య నారాయణ, టి.జి. ఓ. జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు వేదాద్రి, టి.జి.హెచ్.డబ్ల్యు.ఓ. జిల్లా అధ్యక్షులు కోటిపాక రుక్మారావు, దేవరకొండ సైదులు, నాగిరెడ్డి, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, ఉద్యోగుల కుటుంబ సభ్యులు, పెన్షనర్స్, సీనియర్ సిటిజన్స్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు చేసుకోవాలి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ



శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో పోతులయ్య (శుభోదయం న్యూస్ ): శ్రీసత్యసాయిజిల్లా పెనుకొండ నియోజకవర్గంం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పెనుకొండ నియోజకవర్గం లోని నియోజకవర్గ నుండి 5 మండలాల టిడిపి కన్వీనర్లు,టీడిపి నాయకులు కార్యకర్తలు ,క్లస్టర్ ,యూనిట్, బూత్ ఇంచార్జి లు,ఫీల్డ్ అసిస్టెంట్లు,డీలర్లు, యానిమేటర్ల తో మంత్రి సవితమ్మ ఆదివారం సమావేశం నిర్వహించారు.ఈసమావేశంకు పెనుకొండ రూరల్ మడల కన్వీనర్ సిద్దయ్య అధ్యక్షత వహించారు.ఈసమావేశంలో మంత్రి సవితమ్మ మాట్లాడుతూ కార్యకర్తలు బాగుండాలన్నదే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని, ఇందుకోసం జీవితా బీమాతో కూడిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని మంత్రి సవితమ్మ వెల్లడించారు.100 రూపాయలు చెల్లించి సభ్యత్వం పొందితే రూ.5 లక్షల వరకు ప్రమాద బీమా సదుపాయం కల్పిస్తున్నారని తెలిపారు. ప్రమాదవశాత్తూ ఎవరైనా మృతిచెందితే ఆ కుటుంబానికి రూ.5 లక్షల ఇన్స్యూరెన్స్ తో పాటు మట్టి ఖర్చుల కోసం మరో రూ.10వేలు ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త సభ్యత్వ నమోదు చేసుకోవాలని మంత్రి తెలియచేసారు.తెదేపా సభ్యత్వ నమోదును ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని,సభ్యత్వ నమోదు ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించి కుటుంబ సభ్యులకు, బంధువులకు సభ్యత్వం చేయించాలని. భవిష్యత్ లో కార్యకర్తలకు, నాయకులకు ఏవైనా పదవులు రావాలన్నా.. కచ్చితంగా సభ్యత్వ నమోదు



తప్పనిసరిగా ఉండాలని మంత్రి సవితమ్మ తెలిపారుఅదేవిదంగా నియోజక వర్గంలో ప్రతి మండల, పంచాయతీ కేంద్రాల్లో ఎన్టీఆర్ విగ్రహాలు నెలకొల్పనున్నట్లు తెలిపారు. మండల కేంద్రాల్లో పార్టీ కార్యాలయాలు కూడా ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. కియా వంటి పరిశ్రమలు ప్రస్తుతం పెనుకొండలోఉన్నాయని,మహిళలు కోసం గార్మెంట్ పరిశ్రమలు భవిష్యత్తులో పెనుకొండ కు రానున్నాయని మంత్రి సవితమ్మ తెలిపారు.వైసీపీ ఐదేళ్లలో చేయని అభివృద్ధిని నాలుగు నెలల్లోనే చేసి చూపాం మని రాష్ట్రవ్యాప్తంగా ఒక పక్క సంక్షేమం తో పాటు అభివృద్ధిలో కూటమి ప్రభుత్వం దూసుకెళ్తోందిని మంత్రి సవితమ్మ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు నియోజకవర్గం లోని 5మండలాల కన్వీనర్లు,పట్టణ కన్వీనర్ శ్రీరాములు,మాజీ జడ్ పిటిసిలు నారాయణస్వామి,చిన్నవెంకటరాముడు,సూర్యనారాయణ,మాజీ ఎం పిపిలు,సర్పంచ్ లు మాజీసర్పంచ్ లు, టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేద మహిళకు కుట్టు మిషన్ పంపిణీ రక్త బంధం ట్రస్ట్ సభ్యులు



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్):పట్టణంలోని రాజేంద్రనగకు చెందిన మానస జీవనానికి ఇబ్బందిగా ఉండడంతో రక్త బంధం ఆర్గనైజేషన్ ట్రస్ట్ సభ్యులు కుట్టు మిషన్ ను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు కిరణ్, చంద్రశేఖర్, ఉదయ్ కుమార్ మాట్లాడుతూ గత సంవత్సరం మానస భర్త ప్రసాద్ ఓ ప్రమాదవశాత్తు మృతి చెందడం జరిగిందని, దీంతో ఆ కుటుంబం జీవన ఉపాధి కోల్పోవడంతో, రక్త బంధం ఆర్గనైజేషన్ సభ్యులు అందరూ కలిసి కుట్టు మిషన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అది కూడా హర్షిక వివాహ పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. మానస కుటుంబానికి భవిష్యత్తులో కూడా అండగా ఉంటామని తెలిపారు.

## విజయసాయిరెడ్డి పోస్టుపై సోమిరెడ్డి వ్యంగ్యాస్త్రాలు



విజయవాడ: తాను కేంద్రమంత్రి అయితే కార్మికులు, కూలీలను లాభాల్లో భాగస్వామ్యల్ని చేస్తానంటూ వైకాపా నేత విజయసాయిరెడ్డి 'ఎక్స్'లో పెట్టిన పోస్టుపై తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు.ఎంపీ అయితేనే విజయసాయిరెడ్డి తన వియ్యంకుడితో కలిసి సగం రాష్ట్రాన్ని దోచేశారని.. ఇక కేంద్రమంత్రి అయితే ఇంకేమైనా ఉందా? అని చురకలంటించారు. ఈ మేరకు విజయసాయిరెడ్డి పోస్టుకు దీటుగా బదులిస్తూ..''మామూలు ఎంపీ అయితేనే మీరు, మీ వియ్యంకుడు సగం రాష్ట్రాన్ని దోచేశారు. ఇక కేంద్ర మంత్రి అయితే ఈ రాష్ట్రంలో ఏం మిగులుతుంది? అయినా ఇంకా వైకాపా బతికి బట్ట కడుతుందని మీకు ఆశగా ఉందా? కన్నతల్లే మొన్న జగన్ రెడ్డి బతుకు బయటపెట్టిన తర్వాత ఇంకా ఎక్కడుందయ్యా మీ పార్టీ" అని ఎద్దేవా చేశారు.

## తమిళనాడు హీటెక్కిన పాలిటిక్స్..
## స్టాలిన్ సర్కార్ టార్గెట్‌గా విజయ్ కామెంట్స్



చెన్నై: సినీ నటుడు విజయ్ పొలిటికల్ ఎంట్రీతో తమిళనాట రాజకీయం హీటెక్కింది. తాజాగా టీవీకే పార్టీ అధినేత విజయ్.. స్టాలిన్ సర్కార్‌ను టార్గెట్ చేస్తూ సంచలన ఆరోపణలు చేశారు. అలాగే, జమిలి ఎన్నికలకు తాము వ్యతిరేకమని స్పష్టం చేశారు. ఈ మేరకు టీవీకే(తమిళిగా వెట్రి కగజం) పార్టీ తీర్మానం కూడా చేయడం విశేషం. దేశవ్యాప్తంగా జమిలి ఎన్నికలపై తీవ్ర చర్చ నడుస్తోంది. 2027లోనే జమిలీ ఎన్నికలు వస్తాయని పలువురు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో నటుడు విజయ్‌కి చెందిన టీవీకే పార్టీ.. జమిలి ఎన్నికలు సహా పలు అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకుంది. నేడు చెన్నైలో విజయ్ అధ్యక్షతన టీవీకే పార్టీ నేతల కీలక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ ఎజెండాను ముందుకు ఎలా తీసుకెళ్లాలన్న విషయంపై చర్చించారు. ఇదే సమయంలో జమిలి ఎన్నికలకు తమ పార్టీ వ్యతిరేకమని విజయ్ ప్రకటించారు. ఈ క్రమంలోనే జమిలి ఎన్నికలకు వ్యతిరేకంగా సమావేశంలో తీర్మానం చేశారు. అలాగే, నీట్ పరీక్షపై కూడా తాజాగా తీర్మానం చేశారు. ఇదే సమయంలో తమిళనాడులోకి స్టాలిన్ సర్కార్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు విజయ్. రాష్ట్రంలో అబద్ధపు హామీలు ఇచ్చి స్టాలిన్ అధికారంలోకి వచ్చారని అన్నారు. కులగణన ప్రక్రియ జాప్యంపై అధికార డీఎంకే వైఖరిని తప్పుబట్టారు. ఇక, తమిళనాడులో ద్విభాషా సిద్ధాంతమే అమలులో ఉండాలని తేల్చి చెప్పారు. ఈ క్రమంలో హిందీ అమలుకు వ్యతిరేకంగా తీర్మానం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో హిందీకి రాష్ట్రంలో చోటులేదని స్పష్టం చేశారు. కేంద్రం పెత్తనం లేకుండా రాష్ట్రాలకు స్వయంప్రతిపత్తి కల్పించాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా.. ఇటీవలే విజయ్ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి రాజకీయ ప్రసంగం చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా టీవీకే పార్టీ పోటీపై క్లారిటీ ఇచ్చారు. తమిళనాడు 2026లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందన్నారు. అలాగే, ఏ పార్టీతోనూ పొత్తు ఉండదని చెప్పుకొచ్చారు. క్షేత్రస్థాయిలో మహిళలకే తమ పార్టీలో ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు.ు

## వైసీపీకి ఆధారం.. మూలం, బలం కార్యకర్తలే..



**అమరావతి,:** వైసీపీకి ఆధారం.. మూలం, బలం కార్యకర్తలు మాత్రమేనని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. జగన్ జెండా మోస్తూ.. జై కొట్టినంత సేపు మాత్రమే నాయకులకు, కార్యకర్తలు జై కొడతారన్నారు. జెండా వదిలితే మాత్రం ఆ నాయకుడు కార్యకర్తకు అవసరం లేదని చెప్పారు. మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. వాళ్ళు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వైసీపీ శ్రేణులను ఎన్నో ఇబ్బందులు పెట్టారు.. కేసులు పెట్టారు, రోడ్ల మీద కొట్టారు, దౌర్జన్యాలు చేశారని అన్నారు. ఓవర్ యాక్షన్ చేసిన వాడిని ఎవరిని వదిలిపెట్టం.. వాళ్లని పరిగెత్తించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని పేర్కొన్నారు. అధికార మధంతో వైసీపీని అణగదొక్కాలని చూస్తున్నారు.. సోషల్ మీడియాలో వైసీపీకి ఫేవర్ పోస్టులు పెడుతుంటే వారిని టార్గెట్ చేస్తున్నారని పేర్ని నాని అన్నారు. జగన్‌ను ప్రేమించడం, ఆగిపించడం జరగని పని.. జగన్ వ్యక్తిత్వాన్ని నాశనం చేయడానికి చూస్తున్నారని తెలిపారు. చంద్రబాబు కుటుంబ సభ్యులు ఏ కార్యక్రమాలకి రారు.. ఆయన చెప్పే నీతులు మాత్రం గురివింద గింజ సామెతలు అని విమర్శించారు. అధికారం ఉన్నా లేకపోయినా.. శత్రువులతో పోరాడేది వైసీపీ కార్యకర్తలేనని పేర్కొన్నారు. పవన్ కల్యాణ్ జెండాలు మోయటానికి కూలీ ఒప్పుకున్న కూలీలను కొడుతున్నారు.. జనసేన కార్యకర్తలు మానసికంగా చచ్చి బ్రతుకుతున్నారని ఆరోపించారు. జగన్‌ను ఓడిస్తే మనకు మంచి జరుగుతుంది అనుకున్నారు.. ఇప్పుడు పల్లకిలు మోపిస్తున్నారని పేర్ని నాని తెలిపారు. జనసేన కార్యకర్తల పరిస్థితి పగోడికి కూడా రాకూడదు.. మూడు పార్టీలు కాదు ముప్పై పార్టీలు కలిసి వచ్చిన ఏమి అవ్వదని ఆరోపించారు. తగ్గేదేలా అని హెచ్చరిస్తున్నాం.. మూడవ పేజీ కాదు ముప్పైవ పేజీ అయిన తెరుసుకో ఏం జరగదని రెడ్ బుక్ పై విమర్శలు చేశారు మాజీ మంత్రి పేర్ని నాని.

## వరంగల్‌ను రెండో రాజధానిగా అభివృద్ధి చేస్తాం



**హైదరాబాద్, :** వరంగల్ భద్రకాళి బండ్, భద్రకాళి ఆలయం లో చేపట్టనున్న అభివృద్ధి పనులను జిల్లా ఉన్నత అధికారులతో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. వరంగల్ ను రెండో రాజధానిగా అభివృద్ధి చేస్తామని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా.. దశాబ్దాల కాల మామునూర్ ఎయిర్ పోర్ట్ కు అవాంతరాలు తొలిగిపోయాయని, కేంద్రం అనుమతి ఇస్తే ఎయిర్ పోర్ట్ అందుబాటులోకి వస్తోందన్నారు మంత్రి పొంగులేటి. భద్రకాళి అమ్మవారిని ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. మాడ వీధులను త్వరితగతిన పూర్తి చేస్తామని ఆయన పేర్కొన్నారు. భద్రకాళి జలాశయంను తాగు నీటి జలయశంగా మారుస్తామని, భద్రకాళి చెరువు కబ్జా చేసిన వారిని పై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. చెరువు పై సర్వే చేయించి నిర్మాణాలను తొలగిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## రెడ్ బుక్ పై మాజీ మంత్రి తీవ్ర విమర్శలు..



**అమరావతి,:** మాజీ మంత్రి అంబటి రాంబాబు రెడ్ బుక్?పై తీవ్ర విమర్శలు గుప్పించారు. రెడ్ బుక్‌కు తమ కుక్క కూడా భయపడదని విమర్శించారు. తమ ఆఫీస్‌ను కూల్చినట్లు.. రుషి కొండను కూల్చేస్తారా అని అన్నారు. చంద్రబాబు రుషి కొండ భవనాలు చూసి ఆశ్చర్య పోతున్నారు.. చంద్రబాబు ఈ భవనాలు చూసి సిగ్గు పడాలని దుయ్యబట్టారు. జగన్ మోహన్ రెడ్డి ఈరోజు కాలర్ ఎగరేసుకుని చెప్పండి.. జగన్ రుషికొండలో అద్భుత భవనాలు కట్టాడు అని చెప్పండని పేర్కొన్నారు. రుషి కొండలో ప్రభుత్వ భవనాలు కడితే విలాస భవనాలు అంటూ చంద్రబాబు విష ప్రచారం చేశారని అని అన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అన్ని స్థానాలు గెలుపుకు కృషి చేస్తారు.. ప్రజాస్వామ్య దేశంలో గెలుపు ఓటములు సహజం అని అంబటి రాంబాబు తెలిపారు. ఐక్యమే మన బలం, మన ఆయుధం.. ప్రభుత్వ వ్యతిరేకత శరవేగంగా పెరుగుతుందని అంబటి రాంబాబు ఆరోపించారు. మద్యం దుకాణాలు తెరవక ముందే టీడీపీ నేతలు దుకాణాలు తెరిచారు.. వీటన్నింటినీ ప్రజలు దృష్టికి తీసుకువెళ్లాలి.. ప్రజలు బంగారు పళ్ళెంలో పెట్టి మనకు అధికారం ఇస్తారు.. పవన్ కళ్యాణ్ మహిళలకు అన్యాయం జరిగితే సహించను చెప్పిన వ్యక్తి ఈరోజు ఇక్కడ రోజుకో హత్య, అత్యాచారం జరుగుతోందన్నారు. చంద్రబాబు పాలనలో ఏమి జరిగినా ప్రశ్నించరా..? మీ నోటికి ప్లాస్టర్ తీయండని పేర్కొన్నారు. సీపీఎం, సీపీఐతో పవన్ పొత్తు పెడితే చేగువేరా గుర్తుకు వస్తారు.. బీజేపీతో పొత్తు లో భాగంగా సనాతన ధర్మం గుర్తుకు వస్తుందని విమర్శించారు. శర వేగంగా ప్రజా వ్యతిరేకత పెరుగుతోంది.. యువతరం ఈరోజు ముందుకు వచ్చింది.. చంద్రబాబు సొంత జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో అన్ని స్థానాలు గెలుస్తుంది.. ఐక్యత మన ఆయుధం, విజయమే మన లక్ష్యమని అంబటి రాంబాబు తెలిపారు.

# అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలను శాసించేది వీరే

**అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలను శాసించేది వీరే**
**ఓటు నమోదు చేసుకున్న వారిలో 43% ఇండిపెండెంట్ ఓటర్లే**
**ఏ పార్టీకి చెందనివారే స్వతంత్రులు**
**ప్రస్తుత ఏడు బ్యాటిల్ గ్రౌండ్ స్టేట్స్‌లో వీరే కీలకం**




అమెరికా అధ్యక్ష ఎన్నికలపై అటు డెమొక్రాట్‌లు ఇటు రిపబ్లికన్‌లు పూర్తిగా విడిపోయిన నేపథ్యంలో ఒక వర్గం మాత్రం మౌనం వహిస్తోంది. అటు హారిస్‌కు కానీ ఇటు ట్రంప్‌కు గానీ మద్దతు ఇవ్వడంపై వీరు ఎలాంటి నిర్ణయాన్ని వెల్లడించడం లేదు. వారే స్వతంత్ర ఓటర్లు. 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలను శాసించేది వీరే. నువ్వా నేనా అన్నట్టు జరుగుతున్న అమెరికా ఎన్నికల్లో ఏడు బ్యాటిల్ గ్రౌండ్ స్టేట్స్‌లో విస్తరించి ఉన్న స్వతంత్ర ఓటర్లే నిర్ణాయకం కాబోతున్నారు.

### పెరుగుతున్న స్వతంత్ర ఓటర్ల సంఖ్య

ప్రముఖ శాంపిల్ సర్వే గాలప్ పోల్ డేటా ప్రకారం 2024 అధ్యక్ష ఎన్నికల్లో ఓటు రిజిస్ట్రేషన్ చేసుకున్నవారిలో 43 శాతం తమను తాము ఇండిపెండెంట్ ఓటర్లుగా చెప్పుకుంటున్నారు. 27% మంది రిపబ్లికన్ పార్టీ మద్దతుదారులుగా, మరో 27 శాతం మంది డెమొక్రటిక్ పార్టీ మద్దతుదారులుగా ప్రకటించుకున్నారు. 1990లో కేవలం 32 శాతం మంది ఓటర్లు మాత్రమే తమను తాము ఇండిపెండెంట్ ఓటర్లుగా ప్రకటించుకున్నారు. కాలంతో పాటు ఇండిపెండెంట్ ఓటర్ల సంఖ్య పెరుగుతోందని గణాంకాలు చెబుతున్నాయి.

### 7 రాష్ట్రాల్లో కీలకం

? అమెరికాలో పార్టీతో అనుబంధం అనేది చాలా సాధారణ మైన అంశం. ముఖ్యంగా అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి ప్రైమ రీస్‌లో ఓటు వేసేందుకు చాలామంది పార్టీ ఓటర్లుగా రిజిస్ట్రేషన్ చేసుకుంటారు. ప్రైమరీస్ అంటే ఒక పార్టీ నుంచి ఎవరు అధ్యక్ష అభ్యర్థిగా పోటీ చేయాలనే విషయంపై జరిగే పోలింగ్. సాధారణ ఓటర్లు ఈ పోలింగ్‌లో పాల్గొంటారు. వీరు ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనాలంటే చాలా రాష్ట్రాల్లో కచ్చితంగా ఏదో ఒక పార్టీ ఓటరుగా నమోదు చేసుకోవాలి. ఈ డేటా ప్రకారమే చాలామందిని అమెరికాలో డెమొక్రాట్ ఓటర్లు, రిపబ్లికన్ ఓటర్లుగా పిలుస్తారు. అమెరికాలో సర్వే సంస్థలు తాము చేసే సర్వేల ఆధారంగా పార్టీ ఓటర్ల సంఖ్యను లెక్కగడుతోంది. దీని ఆధారంగానే ఏ పార్టీకి ఎంతమంది ఓటర్లు ఉన్నారు అనే విషయం తేలుతుంది. ఈ గణాంకాల ఆధారంగానే చాలా రాష్ట్రాలను బ్లూస్టేట్స్, రెడ్ స్టేట్స్‌గా తేలుస్తారు. డెమొక్రాట్ ఓటర్లు ఎక్కువగా ఉంటే అది బ్లూ స్టేట్ అని రిపబ్లికన్ ఓటర్లు ఎక్కువగా ఉంటే రెడ్ స్టేట్ అని తేలిపోతుంది. ఈ రాష్ట్రాల్లో ఎన్నికల ఫలితాలు దాదాపు ఊహించిన దానికి అనుకూలంగానే ఉంటాయి. ఎక్కడైతే రెండుపార్టీల మద్దతు దారుల మధ్య తేడా మూడు శాతం కంటే తక్కువగా ఉంటుందో దానిని బ్యాటిల్ స్టేట్ లేదా పర్పుల్ స్టేట్‌గా పిలుస్తారు. ఇప్పుడు ఏడు బ్యాటిల్ గ్రౌండ్ స్టేట్స్ ఉన్నాయని భావిస్తుండగా..వీటిల్లో ఈ ఇండిపెండెంట్ ఓటర్లే నిర్ణాయక శక్తిగా మారారు.

### కొత్త తరం ఓటర్లే ఎక్కువ..

అమెరికాలోని కొత్త తరం ఎక్కువగా స్వతంత్ర భావాలు కలిగి ఉంది. ముఖ్యంగా మిలేనియల్స్ లేదా జనరేషన్ వై ఎక్కువగా ఇండిపెండెంట్ ఓటర్లుగా ఉన్నారని పరిశోధనలో తేలింది. స్వతంత్ర ఓటర్లలో 1981-96 మధ్యలో జన్మించిన జనరేషన్ వైకి చెందిన వారే 36% మంది ఉన్నారు. ఇక తరువాతి తరం అంటే 1997- 2012 మధ్య జన్మించిన జెన్‌జీ స్వతంత్ర ఓటర్లలో 26% ఉన్నారు. అంటే స్వతంత్ర ఓటర్లలో 52% మంది వై, జీ తరంవారే. ఇక ఓటర్ల మూలాలను పరిశీలిస్తే 31% మంది నల్ల జాతీయులు, 52% మంది లాటినోస్, 43% మంది ఏషియన్ అమెరికన్‌లు తమను తాము ఇండిపెండెంట్ ఓటర్లుగా ప్రకటించుకున్నారు. మాజీ సైనికులు సైతం పెద్ద ఎత్తున తమను తాము ఇండిపెండెంట్ ఓటర్లుగా చెప్పుకుంటున్నారు. 18-49 సంవత్సరాల మధ్య ఉన్న దాదాపు 59% మంది మాజీ సైనికులు తమను తాము స్వతంత్ర ఓటర్లుగా చెప్పుకుంటున్నారు.

### పేరుకే స్వతంత్ర ఓటర్లు

అమెరికన్ అధ్యక్ష ఎన్నికల్లో ఓటువేసే ఈ స్వతంత్ర ఓటర్లపై చాలాకాలంగా చర్చ జరుగుతోంది. ముఖ్యంగా సర్వేల్లో తమను తాము స్వతంత్ర ఓట ర్లుగా చెప్పుకునే వీరంతా నిజంగానే స్వతంత్ర ఓటర్లా? అన్న విషయంపై చాలా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యంగా మీరు ఏ పార్టీ భావ జాలాన్నినమ్ముతున్నారన్నప్పుడు వీరిలో చాలామంది రిపబ్లికన్ లేదా డెమొక్రాట్ పార్టీకి మద్దుతుదారు లుగా తేలిందని కీత్ అనే అమెరికన్ పొలిటికల్ అనలిస్ట్ 'ది మిత్ ఆఫ్ ఇండిపెండెంట్ ఓటర్'పుస్తకంలో వివరించడం గమనార్హం. చాలామంది తమను తాము ఇండిపెండెంట్ ఓటర్‌గా చెప్పుకున్నప్పటికీ ఏదో ఒక స్థాయిలో రాజకీయ పార్టీలతో అనుబంధం కలిగి ఉన్నారని పరిశోధనల్లో బయటపడింది. ఈ నేపథ్యంలోనే అమెరికాలో 10 శాతానికి మించి నిజమైన స్వతంత్ర ఓటర్లు లేరని అక్కడి రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.

### కొత్త అభ్యర్థుల వైపే వీరి మొగ్గు

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో కొత్త అభ్యర్థుల వైపే ఇండిపెండెంట్ ఓటర్లు ఎక్కు వగా మక్కువ చూపుతున్నా రని గణాంకాలు చెబుతున్నాయి. 2008లో బరాక్ ఒబామా పోటీ చేసిన సందర్భంగా దాదాపు 54% స్వతంత్ర ఓటర్లు ఆయనకు ఓటువేశారు. 2016లో ట్రంప్‌కు 52% మంది ఇండిపెండెంట్ ఓటర్లు మద్దతు పలికారు. ఇక 2020లో జో బైడెన్‌కు అత్యధికంగా 56.5 శాతం మంది మద్దతు తెలిపారు. ఇండిపెండెంట్ ఓటర్లలో 75శాతం మంది ఓటర్లు తమ వ్యక్తిగతమైన ఆర్థిక స్థితిని ప్రభావితం చేయగల అంశాలే తమ ప్రాధాన్యత అని చెబుతున్నారు. 73 శాతం మంది నేరాలను అదుపు చేసేవారికే తమ ఓటు అని చెబుతున్నారు. 63 శాతం మంది అమెరికా తన మిత్రదేశాల కోసం అత్యధికంగా ఖర్చు చేయడం సరికాదంటున్నారు. 57 శాతం అబార్షన్ హక్కులే తమ ప్రాధాన్యత అంటున్నారు 56 శాతం జాత్యహంకారం తీవ్రమైన సమస్యగా పరిగణిస్తున్నారు.

# కరువు కనపడలేదా..!



ఖరీఫ్ పంట కాలంలో కీలకమైన జులై నుండి సెప్టెంబర్ నెలల్లో తీవ్ర వర్షాభావం నెలకొనగా రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమలోని ఐదు జిల్లాల్లో కేవలం 54 మండలాలను మాత్రమే కరువుగా ప్రకటించడం వాస్తవాన్ని చూడ నిరాకరించడమే అవుతుంది. బాధిత రైతు, వ్యవసాయ కార్మికులను ఆదుకునే దృష్టి సర్కారుకు కొరవడిందనిపిస్తోంది. నిరుడు ఖరీఫ్‌లో 300 మండలాలకు పైన కరువు పరిస్థితులుండగా గత వైసిపి సర్కారు 103 మండలాలనే ప్రకటించగా ఆ ప్రభుత్వం తక్కువ మండలాలను ప్రకటించిందని నాడు ప్రతిపక్షంలోని టిడిపి విమర్శించింది. నేడు గద్దెనెక్కాక గత ప్రభుత్వ విధానాన్నే టిడిపి కూటమి కూడా కొనసాగించడంతో మార్పు గురించి వారు చెప్పిన మాటలు ఆచరణలో అమలు కావడంలేదని విదితమవుతోంది. కరువు మాన్యువల్ ప్రకారం మండలాలను గుర్తించామని సర్కారు చెబుతున్నా వాస్తవంలో అదేమీ కనిపించట్లేదు. వర్షపాతం, డ్రైస్పెల్స్, పంటల సాగు, దిగుబడి తగ్గుదల, పశుగ్రాస లభ్యత, పనిలేక వలసలు పోవడం తదితర అంశాలను కరువు మండలాల గుర్తింపునకు పరిగణనలోకి తీసుకోవాలి. కానీ డ్రైస్పెల్స్(వర్షానికి వర్షానికి మధ్య అంతరం) ను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం. రాష్ట్రంలో 679 మండలాలుండగా ఖరీఫ్ ముగిసే సెప్టెంబర్ నెలాఖరు నాటికి 347 మండలాల్లో డ్రైస్పెల్స్ ఉన్నాయని ప్రభుత్వ నివేదికలున్నాయి. ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి, కిందికొస్తే బాపట్ల, పల్నాడు మొదలుకొని ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ వ్యాప్తంగా డ్రైస్పెల్ మండలాలు గణనీయ సంఖ్యలో ఉన్నాయి. జులై చివరికి 113 మండలాల్లో డ్రైస్పెల్స్ వచ్చాయి. ఆగస్టు ఆఖరికి 244, సెప్టెంబర్ చివరికి 347 మండలాల్లో డ్రైస్పెల్స్ నెలకొన్నాయి. అప్పటికి 242 మండలాల్లో సింగిల్, 102 డబుల్, మూడు మండలాల్లో ట్రిపుల్ డ్రైస్పెల్స్ నెలకొన్నాయి. రాయలసీమలో మొత్తం 249 మండలాలుండగా ఖరీఫ్ చివరికి 180 మండలాల్లో డ్రైస్పెల్స్ ఉన్నాయి. కడప జిల్లాలో మొత్తం 36 మండలాలుండగా ఆ జిల్లాలో ఒక్క మండలాన్ని కూడా కరువుగా ప్రకటించలేదు. నంద్యాల, తిరుపతి జిల్లాలదీ అదే తీరు. అనంతపురంలో 27 మండలాల్లో డ్రైస్పెల్స్ ఉంటే కేవలం 7 ప్రకటించారు. ప్రకాశం, నెల్లూరు, శ్రీకాకుళం, పల్నాడు, విజయనగరం, అనకాపల్లిలో డ్రైస్పెల్ మండలాలున్నప్పటికీ ఒక్క మండలాన్ని కూడా గుర్తించలేదు. అలాగే వర్షపాతం వివరాలను నెలల వారీగా, మండలాల వారీగా పరిశీలిస్తేనే వాస్తవం బోధ పడుతుంది. జూన్‌లో 61, జులై 210, ఆగస్టు 196, సెప్టెంబర్ 217 మండలాల్లో సాధారణం కంటే తక్కువ వర్షం కురిసింది. జులైలో 58, ఆగస్టు 35, సెప్టెంబర్ 68 మండలాల్లో అత్యల్ప (వర్షపు లోటు 60 శాతం పైన) వర్షం నమోదైంది. కానీ ప్రభుత్వం ఈ అంశాలను పరిశీలనలోకి తీసుకోలేదు. జూన్-సెప్టెంబర్ వరకు మూడు మాసాల్లో మొత్తం కురిసిన వర్షపాతాన్ని గుర్తించింది. ఆ ప్రకారం సెప్టెంబర్ చివరికి 54 మండలాల్లో తక్కువ వర్షం కురిసినట్లు పరిగణనలోకి తీసుకొని, ఆ మేరకే కరువు మండలాలను ప్రకటించడం అన్యాయం. అనంతపురం, సత్యసాయి, అన్నమయ్య జిల్లాలో అన్ని మండలాలను కరువు పీడిత ప్రాంతాలుగా ప్రకటించాలని, కర్నూలు జిల్లాలో మరో మూడు మండలాలను కూడా ఈ జాబితాలో చేర్చాలని రైతులు, వివిధ సంఘాలూ కోరడం అత్యంత న్యాయసమ్మతం. అనంతపురం, సత్యసాయి, అన్నమయ్య, కర్నూలు జిల్లాల్లోని మరికొన్ని మండలాల్లో కనీసం 30 శాతం దిగుబడి కూడా రాలేదని, మొదటి పంటను తొలగించి మరో పంట వేసినా రెండో పంటలో కూడా దిగుబడి రాక రైతులు నష్టపోయారని వాపోతున్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల అసలు పంటలు వేయకపోవడమో, వేసినా పూర్తిగా దెబ్బతిని రైతులు పెట్టిన పెట్టుబడులు కోల్పోవడమో జరిగింది. సాగయిన పంటలు పూర్తిగా ఎండిపోగా అదును తప్పి వర్షాలు పడటంతో రైతుల శ్రమ వృధా అయ్యింది. కరువు మండలాల ప్రకటనతోనే సరిపెట్టుకోకుండా నష్టపోయిన రైతులందరికీ తక్షణమే ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని, పంటల బీమా అమలు చేయాలని సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ వాస్తవాలన్నిటినీ పరిశీలించి ప్రభుత్వం పునస్సమీక్ష చేసి మిగతా కరువు మండలాలను చేర్చి ప్రకటించడం అవసరం.

# ఉక్రోషంతో అమెరికా మరిన్ని ఆంక్షలు




ఉక్రెయిన్‌పై రష్యా ప్రారంభించిన సైనిక చర్యకు 980 రోజులు నిండాయి. అది ఎప్పుడు ముగుస్తుందో ఎలా అంతం అవుతుందో తెలియని స్థితి. అమెరికా నాయకత్వంలోని నాటో కూటమి దేశాలు ఎన్ని ఆయుధాలు, డాలర్లు ఎన్ని కుమ్మరించినా రోజు రోజుకూ కొత్త ప్రాంతాల్లోకి రష్యా సేనలు చొచ్చుకుపోతున్నాయి. యుద్ధ రంగంలో విజయం మాట అటుంచి నిలదొక్కుకొనేందుకే ఇబ్బందులు పడుతున్నాయని జెలెన్స్కీ దళాల గురించి 'ఎకనమిస్ట్' వంటి పత్రికలు రాస్తున్నాయి. అయినప్పటికీ మరోసారి చూడవలె అన్నట్లుగా అమెరికా రంగంలోకి దిగింది. ఇప్పటికే వేలాది కంపెనీలు, వ్యక్తుల మీద, రష్యా మీద అనేక ఆంక్షలను ప్రకటించిన అమెరికన్లు బుధవారం నాడు చైనాతో సహా పన్నెండు దేశాలకు చెందిన మరో నాలుగు వందల కంపెనీలు, కొందరు వ్యక్తుల మీద కొత్తగా ఆంక్షలు విధించించారు. వీటిలో మనదేశానికి చెందిన పందొమ్మిది కంపెనీలు, ఇద్దరు వ్యక్తులు ఉన్నారు. అటు ప్రజోపయోగానికి, దాన్నే మిలిటరీ అవసరాలకు వినియోగించే కీలక, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలను ఈ కంపెనీలు రష్యాకు సరఫరా చేస్తున్నాయన్నది అమెరికా ఆరోపణ. తమ సాంకేతిక పరిజ్ఞాన అపహరణ, దిగుమతి, కొన్ని రకాల పరికరాలను, ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకున్న వాటిని భారత కంపెనీలు రష్యాకు మళ్లించి అక్కడ డ్రోన్ల వంటి ఆయుధాల తయారీకి తోడ్పడుతున్నాయని అంటోంది. అలా జరుగుతోందో లేదో ఎలాంటి రుజువులు లేవు. అయితే ఏ నిబంధనల ప్రకారం అమెరికా వందల కోట్ల డాలర్ల ఆధునిక ఆయుధాలు, నగదు ఉక్రెయిన్‌కు అందిస్తున్నట్లు? అడ్డగోలు వ్యవహారం తప్ప మరొకటి కాదు. ఇది రాసిన సమయానికి ఈ పరిణామంపై మన దేశ స్పందనలేదు. ఉక్రెయిన్ వివాదంలో తటస్థ వైఖరితో ఉన్న సంగతి తెలిసిందే. ఎటూ మొగ్గక పోయినప్పటికీ అమెరికా ఆంక్షలను ఖాతరు చేయకుండా రష్యా నుంచి పెద్ద ఎత్తున ముడి చమురు, ఎరువులు, ఇతర వస్తువులు, మిలిటరీ సామగ్రి, ఆయుధాలను మన దేశం కొనుగోలు చేస్తున్నది. అమెరికా ఎన్ని ఆంక్షలు విధించినా ఇప్పటి వరకు రష్యా ఆయుధ ఉత్పత్తికి ఎలాంటి అంతరాయమూ కలిగినట్లు వార్తలు లేవు. అదే విధంగా అంతకు ముందు కంటే ముడిచమురును కూడా ఎక్కువగా ఎగుమతి చేస్తోంది. ఈ కారణంగానే ఉక్రోషంతో మరిన్ని ఆంక్షలకు అమెరికా తెగబడుతోంది.ఉత్తర కొరియా నుంచి వచ్చిన సైనికులు రష్యా తరఫున ఉక్రెయిన్‌లో దాడులు చేస్తున్నారని కూడా కొద్ది రోజులుగా కొత్త పల్లవి అందుకుంది. ఉక్రెయిన్‌లో నాటో దేశాలు వివిధ దేశాల నుంచి రప్పించిన కిరాయి మూకలు రష్యన్ల మీద దాడులకు వినియోగిస్తున్నారనే వార్తలు వెలువడిన పూర్వ రంగంలో రష్యా మీద ఎదురు దాడికి ఉత్తర కొరియాను లాగటం తప్ప ఇంతవరకు అలాంటి ఆధారాలున్నట్లు అమెరికా కూడా చెప్పటం లేదు. రానున్న వారాల్లో వస్తారని ఒకసారి, ఇప్పటికే పదివేల మందిని సిద్ధం చేశారు, శిక్షణ ఇప్పిస్తున్నారంటూ మరోసారి పెంటగన్, సిఐఏ కట్టుకథలను వ్యాపింపచేస్తున్నాయి. అమెరికా రక్షణ మంత్రి లాయడ్ ఆస్టిన్ పైకి ఎన్ని కబుర్లు చెప్పినా, యుద్ధ రంగంలో ఉన్న ఉక్రెయిన్ మిలిటరీ కమాండర్లు, పశ్చిమ దేశాలకు చెందిన వారు రానున్న ఆరునెలల్లో రష్యా దళాలను అడ్డుకోవటం, అసలు పోరు ఎటుపోతున్నదో అర్ధం కావటం లేదంటూ ప్రైవేటు సంభాషణల్లో చెబుతున్నారని 'ఎకనమిస్ట్' పత్రిక రాసింది. ఒకటి రెండు చోట్ల పుతిన్ సేనలను నిలువరించినా అనేక ప్రాంతాల్లో రష్యా చొచ్చుకుపోతున్నదని పేర్కొన్నది.

కొన్ని సార్లు పెద్దగా సాధించిందేమీ లేకపోయినా మొత్తం మీద రష్యా సేనలు ఉక్రెయిన్ తూర్పు ప్రాంతంలో ముందుకు పోతున్నాయని అమెరికా అగ్రపత్రిక 'న్యూయార్క్ టైమ్స్' కూడా రాసింది. ఈ ఏడాది ఇప్పటి వరకు రష్యా అదుపులోకి వచ్చిన ఉక్రెయిన్ ప్రాంతాలలో సగం గత మూడు నెలల్లో సాధించినవే అని, ఉక్రెయిన్ సేనలు డాన్‌బాస్ ప్రాంతంలో నిలవటం కష్టమని నిపుణులను ఉటంకిస్తూ ఆ పత్రిక రాసింది. తాను నేరుగా రంగంలోకి దిగేందుకు నాటో కూటమి భయ పడుతున్నది. ఎన్ని ఆయుధాలిచ్చినా బూడిదలో పోసిన పన్నీరుగా మారుతున్నాయి. ఉక్రెయిన్‌లో రోజురోజుకూ శిక్షణ పొందిన సైనికుల సంఖ్య కూడా తగ్గుతున్నది, నాటో ఇచ్చిన ఆధునిక ఆయుధాలను జెలెన్స్కీ సేనలకు అందచేస్తే అవెక్కడ రష్యన్ల పరం అవుతాయోమోన్న భయం కూడా ఉంది. అందుకే వినియోగించేందుకు నిపుణుల పేరుతో అమెరికా, ఇతర దేశాల నుంచి పరిమితంగా మిలిటరీని దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. అక్కడ పరిస్థితి ఇలా ఉంది గనుకనే అమెరికా ఉక్రోషం రోజురోజుకూ పెరిగిపోతున్నట్లు కనిపిస్తోంది.

### కాలేజీ అమ్మాయిల స్కూటీ లు ఎటు పాయే..

# సీఎం రేవంత్ ట్వీట్ పై డీకే అరుణ ఫైర్..



**హైదరాబాద్, :** సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ పై డీకే అరుణ ఫైర్ అయ్యారు. సోనియా గాంధీ పుట్టిన రోజే అన్ని హామీలు అమలు చేస్తాం అన్నారని గుర్తు చేశారు. ఏడాది కావస్తున్నా ఇంతవరకు ఏ ఒక్క హామీ పూర్తిగా అమలు చేయలేదన్నారు. ఒక్క ఇల్లు మొదల పెట్టలేదన్నారు. కేంద్రం నిధులు లేకుండా వీళ్ళు ఇళ్లు కడతారా..? అని ప్రశ్నించారు. రైతు రుణమాఫీ సగం మందికి కాలేదన్నారు. సిగ్గులేకుండా రేవంత్ అబద్ధాలు చెప్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్క రాష్ట్రం కర్నాటకలో డీకే శివకుమార్ ఫ్రీ బస్ ఎత్తేస్తాం అంటున్నారని తెలిపారు. గ్రామాలకు బస్సులు బంద్ చేసి ఫ్రీ బస్ అంటున్నారని అన్నారు. అన్ని అమలు చేస్తున్నాం అనడానికి సీఎం రేవంత్ కు సిగ్గు ఉండాలన్నారు. ప్రధాని మోడీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల వైఫల్యాలు ఎత్తి చూపారన్నారు. రూ.500 రూపాయలకే సిలిండర్ లో కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ 375 , మరి మీరిచ్చేది ఎంత..? అన్నారు. ఉజ్వల గ్యాస్ కనెక్షన్ లు అన్ని కేంద్రానివే కదా? అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను భ్రమలో ఉంచుతున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. కానీ ప్రజలు మేల్కొన్నారు . అన్ని అర్థం చేసుకుంటారన్నారు. రైతు భరోసా లేదు, కౌలు రైతులకు , కూలీలకు సాయం దిక్కు లేదన్నారు. కాలేజీ చదివే అమ్మాయిలకు స్కూటీ లు ఎటు పాయే అన్నారు. 11 నెలలో 50 వేల ఉద్యోగాల భర్తీ మాట పెద్ద బోగస్ అన్నారు. రూ.10 లక్షల రూపాయల వైద్యం ఈ పది నెలల్లో ఎంతమందికి, ఎక్కడెక్కడ చేయించారో బయట పెట్టండి అన్నారు. చెప్పిన మాట నిలబెట్టు కోకుండా దబాయించాలని చూస్తున్నారని అన్నారు. కొత్తగా ఒక ఫించను దరఖాస్తు కూడా తీసుకోలేదు. కొత్త వితంతు ఫించన్లు రాక మహిళలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

## బంగ్లాదేశ్ లో రోడ్డెక్కిన 30 వేల మంది హిందువులు..





నేషనల్ డెస్క్: బంగ్లాదేశ్ లో మైనారిటీ వర్గాలపై దాడులు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా అక్కడి హిందువులపై దాడి ఘటనలు ఎక్కువ నమోదవుతున్నాయి. దేశవ్యాప్తంగా అన్నిచోట్లా హింస చెలరేగుతుంది. తమకు రక్షణ లేకుండా పోయిందని ఆ దేశ హిందువులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలోనే తమపై దాడులను అరికట్టాలంటూ ఛాటోగ్రామ్ నగరంలోని హిందువులు రోడ్డు మీదకు వచ్చారు. ఏకంగా 30 వేల మంది భారీ ర్యాలీ తీశారు. తమకు రక్షణ కల్పించాలని మధ్యంతర సర్కార్ కి విజ్ఞప్తి చేశారు. ప్లకార్డులు, నినాదాలతో పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. ఈ ర్యాలీ నేపథ్యంలో బంగ్లాదేశ్ పోలీసులు, సైనికులు ఛాటోగ్రామ్ లో భారీ భద్రతను ఏర్పాటు చేశారు. అయితే, ప్రజల్లో వ్యతిరేకత, విద్యార్థుల ఆందోళనలు హింసాత్మకంగా మారిన నేపథ్యంలో షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేసి భారత్ కు పారిపోయింది. ఆ తర్వాత తాత్కాలికంగా ముహమ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక సర్కార్ ఏర్పడింది. దేశంలో ప్రశాంత వాతావరణం నెలకొని, ఎన్నికలు జరిగాక కొత్త ప్రభుత్వం ఏర్పడేంత వరకు యూనస్ ప్రభుత్వానికి ముఖ్య సలహాదారుగా కొనసాగుతారని అక్కడి సుప్రీంకోర్టు వెల్లడించింది. దీంతో దేశవ్యాప్తంగా అల్లర్లు ఆగిపోయాయి. అయితే, దేశంలోని మైనారిటీ కమ్యూనిటీ అయిన హిందువులపై దాడులు క్రమంగా పెరిగిపోయాయి. గత ఆగస్టు నుంచి వేలాది మంది హిందువులపై దాడులు, దోపిడీ ఇతరత్రా అకృత్యాలు కొనసాగుతున్నాయని హిందూ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే పలు చోట్ల హిందువులు ర్యాలీలు, నిరసనలకు దిగుతున్నారు.

## ఎన్టీఆర్ జిల్లాలో ఇసుక అక్రమ రవాణాపై సర్కార్ సీరియస్




**అమరావతి,:** ఎన్టీఆర్ జిల్లాలో ఇసుక అక్రమ రవాణాపై సర్కార్ సీరియస్ అయింది. అక్రమంగా ఇసుక నిల్వ ఉంచిన, రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు చేపట్టాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. టెక్నాలజీ సాయంతో పటిష్టమైన నిఘా పెట్టాలని ఆదేశించింది. నందిగామ, జగ్గయ్యపేటలో ఇసుక మాఫియా ఆగడాలపై వరుస ఫిర్యాదుల నేపథ్యంలో సీపీ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశారు. ఇసుక అక్రమ రవాణా అడ్డుకొనేందుకు టాస్క్ ఫోర్స్, లా అండ్ ఆర్డర్ పోలీసులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. డ్రోన్ కెమెరాలతో స్టాక్ యార్డులు, చెక్ పోస్టుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ కు అనుసంధానం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఇసుక రవాణా చేసే టిప్పర్లకు ఉన్న జీపీఎస్‌లను కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేసి పర్యవేక్షణ చేయాలని అధికారులకు సీపీ ఆదేశాలు జారీ చేశారు. అనధికారిక ఇసుక డంప్‌లను నిల్వ ఉంచిన, అక్రమంగా తరలించిన వారిపై కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలను సీపీ రాజశేఖర్ బాబు ఆదేశించారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యం గురుకుల విద్యార్థులకు శాపం.. హరీష్ రావు ఫైర్



**హైదరాబాద్, :** గురుకులంలో విద్యార్థులు ఆసుపత్రి పాలైన ఘటనపై మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్ అయ్యారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన గురుకులానికి చెందిన 60 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలయ్యారంటూ ప్రభుత్వంపై హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం గురుకుల విద్యార్థులకు శాపమవుతున్నదని మండిపడ్డారు. సోకాల్డ్ ప్రజా పాలనలో అభం శుభం తెలియని పిల్లల భవిష్యత్తు ఆందోళనకు గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 60 మంది విద్యార్థులు అస్వస్థత గురైతే ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. స్థానికంగా ఉన్న ఆసుపత్రుల్లో విడతల వారీగా విద్యార్థులను చేర్చి చేతులు దులుపుకుంటున్నారే తప్ప వారికి మెరుగైన వైద్యం అందించే ప్రయత్నం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటిలేటర్ మీదకు చేరిన ఆ విద్యార్థిని పరిస్థితికి ఎవరు బాధ్యులు? అని ప్రశ్నించారు. సకాలంలో వైద్యం అందించడంలో ఎందుకు విఫలం అయ్యారు? అని ప్రభుత్వాన్ని గురుకుల యాజమాన్యాలను ప్రశ్నించారు. విద్యాశాఖ కూడా ముఖ్యమంత్రి దగ్గరే ఉంది అని గుర్తుచేశారు. రోజురోజుకి దిగజారుతున్న గురుకులాల ఖ్యాతిని నిలిపే ప్రయత్నం చేయకపోవడం సిగ్గుచేటని తీవ్ర స్థాయిలో హరీష్ రావు మండిపడ్డారు.

# మహారాష్ట్ర ఎవరి పక్షం



హర్యానా, జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల తరువాత జరుగుతున్న మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలు దేశంలో ఎంతో ఉత్కంఠ రేకెత్తిస్తున్నాయి. అయితే అభివృద్ధి, సంక్షేమాలలో దేన్ని మరచినా ప్రజలు సహించరని ఇప్పటికే అనేక ఎన్నికల ఫలితాలు రుజువు చేశాయి. కావున కేవలం అభివృద్ధి నినాదంతోనో లేదా సంక్షేమ మంత్రంతోనో అధికారంలోకి వచ్చేద్దామనే తంత్రాన్ని ప్రజలు ఈ మధ్య తిరస్కరిస్తున్నారు. ఈసారి మహారాష్ట్రలో, జార?ండ్‌లో సంక్షేమ మంత్రం పనిచేస్తుందా? బీజేపీ పట్టు బిగిస్తుందా? కాంగ్రెస్ పుంజుకుంటుందా? శాసన సభ్యుల సంఖ్య ఆధారంగా న్యాయపరంగా శివసేన (ఏక్ నాథ్ షిండే) ఎన్సీపీ (అజిత్ పవార్)లకు గుర్తింపు లభించినా ప్రజాకోర్టులో తీర్పు ఎవరికి అనుకూలంగా ఉంటుంది? వంటి అనేక ప్రశ్నలకు నవంబర్ 20న ఓటర్లు తీర్పు ఇవ్వబోతున్నారు.

### హర్యానా ఎన్నికల్లో..

హర్యానాలో కిసాన్, జవాన్, పహిల్వాన్ ఆందోళనలతో పాటు రాష్ట్రంలో నెలకొన్న సమస్యలకు తోడుగా పదేళ్ల బీజేపీ పాలనపై వ్యతిరేకత కార ణంగా అధికారం మార్పు ఖాయమని అందరూ భావించారు. అలాంటి క్లిష్ట సమయంలో బీజేపీ తన అభ్యర్థులను ముందుగానే ప్రకటించి సంఘటితంగా ప్రచారంలో దూసుకుపోయింది. రాష్ట్రంలో ప్రజాభిప్రాయాన్ని మలచడంలో ఆర్ఎస్ఎస్ బృం దాలు నిర్విరామంగా కృషి చేశాయి. నేరుగా బీజేపీ అభ్యర్థులకు ఓట్లు వేయమని కాకుండా దేశ ప్రయోజనాలు, హిందుత్వం, సుపరిపాలన, అభివృద్ధి, ప్రజాసంక్షేమం, అగ్నిపథ్ నియామకాలు, రైతు సమస్యలు వంటి అంశాల గురించి ప్రజలకు విడమరచి చెప్పి ప్రజాభిప్రాయాన్ని బీజేపీకి అనుకూలంగా మలచడానికి ఈ బృందాలు చేసిన కృషి సఫలం కావడం వల్ల అననుకూల వాతావరణంలో కూడా బీజేపీ విజయం సాధించింది. కాగా, హర్యానా కాంగ్రెస్ పార్టీలో అంతర్గత పోరు, బలమైన దళిత నేత కుమారి సెల్జా ప్రచారానికి దూరంగా ఉండటం, ఆప్ పార్టీతో పొత్తు కుదుర్చుకోకపోవడం వంటి చర్యల వలన అనుకూల వాతావరణంలో కూడా కాంగ్రెస్ పరాజయం చెందింది. పార్లమెంట్ ఎన్నికల్లో అనుకున్న స్థాయిలో విజయం సాధించకపోవడం, అనూహ్యంగా కాంగ్రెస్ పార్టీ పుంజుకోవడంతో ఖంగు తిన్న బీజేపీకి హర్యానా ఎన్నికల విజయం కొంత సంతృప్తిని మిగిల్చింది. హర్యానా అసెంబ్లీ ఎన్నికలలో ఎదురైన ఓటమి ప్రభావంతో విపక్ష ఇండియా కూటమిలో కాంగ్రెస్ పార్టీకి బేరమాడే శక్తి తగ్గింది. 81 స్థానాలున్న జార?ండ్ అసెంబ్లీలో 70 స్థానాల్లో ఇండియా కూటమి పక్షాలైన జార?ండ్ ముక్తి మోర్చా (జేఎంఎం), కాంగ్రెస్ కలిసి పోటీ చేస్తున్నా, సింహ భాగం జేఎంఎంకే దక్కనుందని సమాచారం.

### బీజేపీ వ్యూహాలు..

ఇక అసెంబ్లీ సీట్ల పరంగా ఉత్తరప్రదేశ్ తరువాత రెండవ అతిపెద్ద రాష్ట్రమైన మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు ఎన్‌డీఏ, ఇండియా కూటములకు అత్యంత కీలకం. ఉద్ధవ్ ఠాక్రే శివసేన (యుబిటి) ఎన్సీపీ (శరద్ పవార్) కాంగ్రెస్‌తో కూడిన మహావికాస్ అఘాడి (ఎంవీఏ), బీజేపీ, శివసేన (ఏక్ నాథ్ షిండే) ఎన్సీపీ (అజిత్ పవార్)ల కూటమి మహాయుతి అలయన్స్ మధ్య తీవ్రమైన ద్విముఖ పోటీ నెలకొంది. సిద్ధాంతపరంగా వ్యతిరేకమైన కాంగ్రెస్ పార్టీతో పొత్తు వ్యతిరేకించి 2022లో శివసేన పార్టీని చీల్చి ఉద్ధవ్ ఠాక్రేను ముఖ్యమంత్రి పదవి నుంచి దించి బీజేపీతో కలిసి ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. తరువాత 2023లో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీని (ఎన్సీపీ) చీల్చి శరద్ పవార్ అన్న కుమారుడు అజిత్ పవార్ మహాయుతి కూటమిలో చేరి ఉప ముఖ్యమంత్రి అయ్యారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మహాయుతి 17 స్థానాల్లో, ఎంవీఏ 30 స్థానాల్లో విజయం సాధించారు. అయితే శాసనసభ ఎన్నికల్లో అంతక న్నా మంచి ఫలితాలు సాధిస్తామని ఎంవీఏ ఆత్మ విశ్వాసంతో ఉంది. 2019 శాసనసభ ఎన్నికల్లో 147 స్థానాల్లో పోటీ చేసినా హర్యానా ఎన్నికల నుండి గుణపాఠం నేర్చుకున్న కాంగ్రెస్ మహారాష్ట్రలో 85 సీట్లతో సరిపుచ్చుకుని మిత్రపక్షాలతో సయోధ్య నిలుపుకుంది. మహాయుతి కూటమిలో ప్రధాన పార్టీ అయిన బీజేపీ ఇప్పటికే 121 మంది అభ్యర్థులను ప్రకటించి ప్రచారంలో దూసుకుపోతోంది. ఆ పార్టీ హర్యానాలో అనుసరించిన ఫార్ములా ప్రకారం చిన్న చిన్న ప్రజా సమూహాలతో ఆర్ఎస్ఎస్ దాని అనుబంధ సంఘాల సభ్యులు సమావేశం అవుతున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 1.25 లక్షల బృందాలతో ఇటువంటి భేటీలు జరిగాయని అంటున్నారు.

### ఓట్ల సరళి..

మహారాష్ట్రలో శివసేన, ఎన్సీపీ పార్టీల చీలిక అనంతరం జరిగిన 2024 పార్లమెంట్ ఎన్నికల ఫలితాల సరళిని పరిశీలిస్తే ఇండియా కూటమికి 43.71 శాతం, ఎన్డీఏ కూటమికి 43.55 శాతం ఓట్లు వచ్చినా కానీ 178 శాసనసభ స్థానాలున్న కీలకమైన పశ్చిమ మహారాష్ట్ర, విదర్భ, మరాఠ్వాడా ప్రాంతాల్లో మహాయుతి కూటమి కన్నా ఎంవీఏ కూటమి సుమారు 9.73 శాతం ఆధిక్యతలో ఉండటం గమనార్హం. మరాఠ్వాడా ప్రాంతంలో నయితే మహాయుతి కూటమి కేవలం 29 శాతం ఓట్లు తెచ్చుకుని ఎంవీఏ కన్నా 15.7 శాతం వెనుకబడింది. ఈనేపథ్యంలోనే రాజకీయ లబ్ధికోసం మూడేళ్ల క్రితమే సుప్రీంకోర్టు రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించి, తిరస్కరించిన మరాఠా రిజర్వేషన్ అంశాన్ని తిరిగి తెరమీదకు తెచ్చారు. ఇండియా కూటమి పశ్చిమ మహారాష్ట్ర (47.8%), విదర్భ (46%), మరాఠ్వాడా (44.7%) ప్రాంతాల్లో ఆధిక్యత సాధించగా, ఎన్‌డీఏ కూటమి థానే, కొంకణి (47.8%), ముంబై (49.3%) ప్రాంతాల్లో ఆధిక్యత సాధించింది. ఉత్తర మహారాష్ట్ర ప్రాంతం లో ఇరు కూటములు దాదాపు సరి సమానంగా ఉన్నాయి. తొమ్మిది ఎస్సీ, ఎస్టీ లోక్‌సభ స్థానాల్లో కేవలం ఒక్క స్థానం మాత్రమే మహాయుతి కూటమి దక్కించుకోగలిగింది. శివసేన, ఎన్సీపీ చీలిక వర్గాలలో శివసేన (యుబిటి) 16.52 శాతం, ఎన్సీపీ (శరద్ పవార్) 19.27 శాతం ఓట్లతో ముందంజలో ఉండగా శివసేన (ఏక్ నాథ్ షిండే) 12.95 శాతం, ఎన్సీపీ (అజిత్ పవార్) 3.60 శాతం ఓట్లతో వెనకబడ్డాయి.

### ప్రజాకర్షక పథకాలు ప్రారంభించి..

పార్లమెంట్ ఎన్నికల వ్యతిరేకతతో అప్రమత్తమైన ముఖ్యమంత్రి షిండే సుమారు లక్ష కోట్లు ఖర్చయ్యే 'లడ్కీ బహెన్' వంటి ఏడు ప్రజాకర్షక పథకాలను ప్రారంభించారు. రూ.20,151 కోట్లు రెవెన్యూ లోటు, రూ.1,10,355 కోట్ల ఆర్థిక లోటు, దాదాపు రూ.7 లక్షల కోట్లకు మించిన అప్పుల భారంతో సతమతమవుతున్న రాష్ట్రానికి ఈ పథకాలు తలకు మించిన భారంగా పరిణమించాయి. కొత్త పథకాల కోసం నిధుల మళ్లింపు వలన ఇప్పటికే అమలులో ఉన్న, ఉదాహరణకు ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు లక్ష రూపాయలు ఇచ్చే పథకం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ఆపేశారు. వివిధ ప్రాజెక్ట్ పనులు చేసిన గుత్తేదారులకు దాదాపు రూ.500 కోట్లు బకాయిలు ఉండటం వలన అభివృద్ధి పనులు నెమ్మదించాయి. కావున కేవలం అభివృద్ధి నినాదంతోనో లేదా సంక్షేమ మంత్రంతోనో అధికారంలోకి వచ్చేద్దామనే తంత్రాన్ని ప్రజలు ఈ మధ్య తిరస్కరిస్తున్నారు. ఈ సారి మహారాష్ట్రలో, జార?ండ్‌లో సంక్షేమ మంత్రం పనిచేస్తుందా? బీజేపీ పట్టు బిగిస్తుందా? కాంగ్రెస్ పుంజుకుంటుందా? శాసన సభ్యుల సంఖ్య ఆధారంగా న్యాయపరంగా శివసేన (ఏక్ నాథ్ షిండే) ఎన్సీపీ (అజిత్ పవార్)లకు గుర్తింపు లభించినా ప్రజాకోర్టులో తీర్పు ఎవరికి అనుకూలంగా ఉంటుంది? వంటి అనేక ప్రశ్నలకు నవంబర్ 20న ఓటర్లు తీర్పు ఇవ్వబోతున్నారు.

## రాహుల్ గాంధీని దేశం నమ్ముతుంది.. నమ్మాల్సింది కాంగ్రెస్ నాయకులే..!



వరుస ఎన్నికల విజయాలతో దేశంలో తిరుగులేని శక్తిగా ఎదిగిన భారతీయ జనతా పార్టీని ఇక ఆపే శక్తి దేశంలో లేదు అని బలపడుతున్న దశలో, రాహుల్ గాంధీ రూపంలో కొత్త శక్తి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కొత్త ఆశలు చిగురించాయి. బీజేపీని రాజకీయంగా నిలువరించేందుకు తన శక్తి యుక్తులన్నింటీని ధారపోస్తూ కాంగ్రెస్ పార్టీకి భారీ మరమ్మతులనే చేస్తున్నారు. బలమైన హిందూత్వ ఎజెండాతో దేశం మొత్తం కాషాయికరణతో దూసుకుపోతూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంటున్న మోడీ లాంటి గ్లామర్ ఉన్న నేతను బలమైన క్యాడర్ ఉన్న పార్టీని ఆర్ఎస్ఎస్ లాంటి సంస్థ కనుసన్నల్లో నడిచే ప్రభుత్వాన్ని రాజకీయంగా 'ఢీ' కొట్టడం అంటే ఇప్పుడున్న పరిస్థితుల్లో పెద్ద సాహసం చేయడమే అవుతుంది. రాహుల్, కుల గణన ఎజెండాతో ఎలుగెత్తి చాటు తుంటే కాంగ్రెస్ ప్రభుత్వాలు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు ఉండటం రాహుల్ ఇమేజ్ డ్యామేజ్ చేస్తుంది. తాజాగా తెలంగాణ ప్రభుత్వం కుల గణ నపై ఒక్క అడుగు ముందుకేసి రాహుల్ ఆలోచనని బలపరచింది. ఇంకా చాలా విషయాల్లో రాహుల్ ఆలోచనతో ముందుకు వెళితే ఫలితాలు అనుకూలిస్తాయి.

### పార్టీని కుటుంబాల చేతిలో పెట్టి..

గడిచిన 3 దశాబ్దాల కాలంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో వచ్చిన రాజకీయ మార్పులు ఏమి లేవు. పాత మూస పద్ధతులతో స్థానిక ఆధిపత్య వర్గాల నిర్మాణంలోనే కాంగ్రెస్ కొనసాగడం ఆ పార్టీకి తీరని నష్టం చేసింది. కానీ మరోవైపు భారతీయ జనతా పార్టీ సోషల్ ఇంజనీరింగ్ ద్వారా అన్ని వర్గాలను ప్రభావితం చేస్తూ బలమైన పార్టీగా ఎదిగింది. కాంగ్రెస్ మాత్రం కేవలం పార్టీ నిర్మాణాన్ని కొన్ని కుటుంబాల చేతిలో పెట్టి అన్ని వర్గాలకు దూరం అయింది. భారతీయ జనతా పార్టీలో మోడీ నాయకత్వం బలపడ్డ కొద్దీ రాహుల్ గాంధీ ఇమేజ్ గ్రాఫ్ తగ్గుతూ వచ్చింది. రాహుల్ నాయకత్వం వరుస ఓటములు చవిచూడటం, ఇటు పార్టీలో అటు సోషల్ మీడియాలో రాహుల్ ఇమేజ్‌కు పెద్ద గండి పడింది. అయితే వరుస అపజయాలకు రాహుల్ ఎన్నడూ కృంగిపోలేదు, చాలా హుందాగా ఓటమికి నైతిక బాధ్యత వహించాడు. అపజయాల నుండి విజయానికి బాటలు ఎలా వేయాలో అధ్యయనం చేశాడు.

### లౌకిక వాదం ఒక్కటే సరిపోదని..

కాంగ్రెస్ పార్టీకి ఎన్ని అపజయాలు ఎదురైన మొక్క వోని దీక్షతో ముందుకే సాగాడు. పార్లమెంట్ లోపల బయట కాంగ్రెస్ ఉనికిని నిలబెట్టే ప్రయత్నం గట్టిగా చేశాడు. కాంగ్రెస్ పార్టీని బలమైన భావజాలం మాత్రమే నిలబెట్టగలుగుతుందని నమ్మాడు, ఆచరించాడు. అందుకు కావలసిన మేధోమధనం చేశాడు. నిపుణులతో చర్చించాడు. మేధా వుల వద్ద ఆలోచనలు పంచుకున్నాడు. దేశంలోని సోషలిస్టులు, అంబేద్కర్ వాదులు, బుద్ధిస్ట్‌లు, కమ్యూనిస్టు మేధావుల వద్ద ఆధునిక రాజకీయ శాస్త్రాన్ని అధ్యయనం చేసారు. అందుకే లౌకికవాద నినాదం సరిపోదని గ్రహించి సామాజికన్యాయం ఎజెండాను బుజాలకెత్తుకున్నాడు. రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం అనే రెండు ప్రధాన రాజకీయ సూత్రాలను కాంగ్రెస్ పార్టీ ఎజెండాలో చేర్చాడు. దేశ రాజకీయాల్లో ఏ రాజకీయ నాయకు డు చేయని సాహసాన్ని భారత్ జోడో యాత్ర ద్వారా కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు నిర్వహించాడు. దేశంలో బలమైన భావజాలాన్ని మరో బలమైన భావజాలం మాత్రమే సమాధానం చెబుతుందని రాహుల్ గాంధీ విశ్వసించాడు, ఆచరించాడు. ఆయన కృషి కొంతవరకు ఫలించింది. అనుకూల ఫలితాలు కాంగ్రెస్ ఖాతాలో పడుతున్నాయి.

### రాహుల్ వ్యూహాన్ని అర్థం చేసుకోక..

అయితే, రాహుల్ ఉపన్యాసాలు కార్యక్రమాలు ప్రజలను ప్రభావితం చేసినంతగా కాంగ్రెస్ నేతలను ప్రభావితం చేయలేకపోవడం విషాదం. రాహుల్ మాట్లాడుతున్న రాజకీయ భాష మావోయిస్టుల భాష అని సాక్షాత్తూ భారత ప్రధాని అంటున్నారంటే ఆయన ఇమేజ్ రాహుల్ ప్రభ ఎంతమేర పెరిగిందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పు డు మారాల్సింది కాంగ్రెస్ నాయకత్వమే. మొత్తం కాంగ్రెసు పార్టీలో రాహుల్ రాజకీయ పరిభాషను అర్థం చేసుకొని ఆచరణలో పెట్టే నాయకత్వం కనుచూపు మేరలో కనిపించకపోవడం ఆ పార్టీ సంబంధించినంత వరకు బావ దారిద్ర్యమే. అఖిల భారత కాంగ్రెస్ నుండి తెలంగాణ కాంగ్రెస్ వరకు ఒక్కరంటే ఒక్క నేత కూడా రాహుల్ రాజకీయ వ్యూహాన్ని అర్థం చేసుకున్నట్టు కనిపించరు. సామాజిక న్యాయం, రాజ్యాంగ స్ఫూర్తి, ఉపాధి కల్పన, నిరుద్యోగం తదితర మౌలిక అంశాలపై రాహుల్ తప్ప ఒక్క నేత కూడా నోరు మెదపరు. కాంగ్రెస్ పార్టీకి దక్షిణాదిన బూస్టింగ్ ఇచ్చిన కర్ణాటక, తెలంగాణలో రాహుల్ ఆలోచన ఎంతవరకు ఆచరణ రూపు దాల్చుతుందన్నది మీడి యాలో కథనాలు చూస్తున్నాం. కులగణన ఎజెండాతో రాహుల్ ఎలుగెత్తి చాటుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వాలు మాత్రం నిమ్మ కు నీరెత్తినట్టు ఉండటం ఇమేజ్ డ్యామేజ్ చేస్తుంది. తాజాగా తెలంగాణ ప్రభుత్వం కుల గణనపై ఒక్క అడుగు ముందుకేసి రాహుల్ ఆలోచనని బలపర్చింది. ఇంకా చాలా విషయాల్లో రాహుల్ ఆలోచనతో ముందుకు వెళితే ఫలితాలు అనుకూలిస్తాయి. ఒకవైపు సామాజిక న్యాయంపై రాహుల్ పోరాడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వాలు మాత్రం పాత పద్ధతులు అవలంభిస్తున్నాయి. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రాహుల్ రాజకీయ ఎజెండాను ఆచరణలో పెడితే రాహుల్ పరపతి పెరుగుతుంది. రాహుల్ ఆలోచనలకు భిన్నంగా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పాలన సాగితే కాంగ్రెస్ పార్టీ తీరని నష్టం జరుగుతుంది. బలమై న భావజాలాన్ని మరో బలమైన భావజాలం మాత్ర మే ఎదుర్కోగలుగుతుందన్న సత్యాన్ని రాహుల్ గ్రహించాడు. అలాగే ఆయన ప్రధాన నాయకత్వం కాంగ్రెస్ పాలిత ముఖ్యమంత్రులు దీనిని గ్రహించినప్పుడు మాత్రమే కాంగ్రెస్ బలపడుతుంది. లేకపోతే హర్యానా ఫలితాలే పునరావృతం అవుతాయి. హర్యానా ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్‌కు గుణపాఠం. రాహుల్ గాంధీ రాజకీయంగా పరిణతి చెందాడని దేశం నమ్ముతుంది మారాల్సింది కాంగ్రెస్ పార్టీ నాయకత్వమే.

# ధ్వంస రచన నశించాలి




ప్రజలు జీవిస్తున్న ప్రాంతాలలో బాంబులు వేయడం, సామూహిక హత్యాకాండకు పూనుకోవడం కిరాతక కృత్యంకాక మరేమి! అమెరికా అండతో పాలస్తీనాపై ఇజ్రాయిల్ జరుపుతున్న భీకరదాడికి రక్తనదులు పారుతున్నాయి. సంవత్సర కాలంగా చేస్తున్న ఈ దాడి పాలస్తీనాను దాటి లెబనాన్, బాలా, నుస్రత్ శరణార్థ శిబిరం, ఆజ్ బవైదా ఏరియాల్లో ఇజ్రాయిల్ బాంబుల వర్షం కురిపించడంతో యాభైఐదు మంది మరణించగా అందులో మహిళలు, పిల్లలే అధికంగా ఉన్నారని తెలుస్తున్నది. మొదటి దాడి నుండి బతికి బయటపడి తప్పించుకుని వెళుతున్న వారిపై మళ్లీ దాడిచేసి మట్టుబెట్టడం, ఇజ్రాయిల్ దాష్టీకాన్ని తెలియజేస్తుంది. గత సంవత్సరకాలంగా ఎంతో మంది పిల్లలు రక్తపు మడుగుల్లో పడి, కూలిన శిథిలాలలో మౌనంగా, అచేతనంగా పడివున్న పసిపిల్లల మృత్యు దృశ్యాలను చూసి దుఃఖించని మానవ హృదయం ఉంటుందా! మన కండ్లముందే దారుణాలు జరిగి పోతున్నాయి. చేతుల్లో కన్నబిడ్డల శవాలను ఎత్తుకుని విలపిస్తున్న తల్లిదండ్రుల దుఃఖపు కేకలు, ఈ ప్రపంచాన ఎవ్వరివైనా ఒకటే కదా! ఆ రోదనను ఓదార్చే తాహతు ఎవరికుంది! ఎవరు తీర్చగలరు వాళ్ల బాధని. విధ్వం సాలలో కూడా విరిగిపడిన శిథిలాల మధ్య విద్య నేర్చుకునేందుకు పరుగులు తీస్తున్న పిల్లల్ని చూస్తే నేర్చుకోవాలన్న కోరిక పిల్లలకు తప్ప మరెవరికి ఉంటుంది? ఈ విధ్వంసకారులు పాఠాలు ఎప్పుడు నేర్చు కుంటారు? యుద్ధ విధ్వంస వ్యూహరచన చేస్తున్న అమానవ దుష్టబుద్ధులకు ఎవరు బుద్ధిచెప్పాలి! ప్రపంచమంతా ఆ కృత్యాలను తిలకిస్తూనే ఉంది. ఎందుకు మానవ హృదయాలు గొంతులెత్తి నినదించడంలేదు మారణకాండను ఆపేవరకు! రేపటి ప్రపంచాన్ని నిర్మూలించే ఈ కర్కశులకు తగిన బుద్ధి చెప్పకుండా, అన్యాయమని ఊరుకుంటే హననం కొనసాగుతూనే ఉంటుంది. ఉక్రెయిన్ యుద్ధంలో కానీ, ఇజ్రాయిల్ యుద్ధంలోకానీ ప్రపంచంలో దేశాల మధ్య జరిగే యుద్ధాలలో, అంతర్యుద్ధాలలో, మత, జాతి విద్వేష దాడులలో ఎక్కువగా బలి అవుతున్నది పిల్లలు, మహిళలు. బాంబుల భయాలకు ఇల్లూ పొల్లూ వొదిలి, గాయాలతో, ఆకలితో, అనారోగ్యాలతో మరణశయ్యపై విలపిస్తున్న జనగోడు హృదయ విదారకమై వినిపిస్తున్నది. ఇంతటి నరమేధానికి సామ్రాజ్యవాద ఆధిపత్య అహంకారమే కారణము. శాంతి చర్యలకు దేశాలు ఒకవైపు పిలుపునిస్తున్నా, బాంబులు కురిపించే దురహంకారుల వెనుక సామ్రాజ్యవాద దోపిడీ శక్తులు ఉండి ఉసిగొలుపుతున్నాయి. 'ఇజ్రాయిలో, ఆయిలో/అమెరికా కనుసన్నల్లో/ ఊపిరి పోసుకుంటున్న /మృత్యుగుళిక/ విచ్చుకత్తి విధ్వంసం' అని కవి వ్యాఖ్యానించింది యదార్థం. అయితే పిల్లలపై ఇంత యుద్ధహింస, మారణహోమం జరుగుతూంటే, ప్రధాన మీడియా, పత్రికలు కూడా పెద్దగా స్పందించడంలేదు. ప్రజలకూ చూసీ చూసీ, సాధారణమై పోయింది. ప్రతిస్పందనలూ పలుచపడిపోతున్నాయి. ఎవరి పనుల్లో వాళ్లు పడిపోతున్నారు. ఎంతో జీవితాన్ని ఇంకా గడపాల్సిన రేపటితరం, కల్మషాలెరుగని పిల్లలు కళ్లముందే రక్తపు ముద్దలవడం, యుద్ధాల మూలంగా దేశాలు విధ్వంసానికి గురవడం మానవజాతికే కళంకం. యుద్ధ దుర్మార్గాలను, ప్రపంచపౌరులంగా వ్యతిరేకించాలి. ప్రపంచశాంతి, సామరస్యాలతో కొనసాగిన నాడే, మనమూ మన ప్రాంతమూ ప్రశాంతంగా ఉంటుంది. అభివృద్ధిని పొందుతుంది. మనకెందుకులే అను కుంటే, రేపు ఈ ద్వేషపూరిత విధ్వంసాలు మన ముందుకూ వస్తాయి. పిల్లలు వర్థిల్లాలి! విధ్వంసం నశించాలి.

పిల్లలంటే రేపటి లోకం. చిరునవ్వులకు, శాంతి సామరస్యాలకు సంకేతం. స్నేహశీలతకు, ప్రేమా స్వచ్ఛతలకు ప్రతిరూపాలుగా చెప్పుకుంటాము. పాలబుగ్గల నవ్వులతో అలరారే వారి మోమును చూడగానే ఎవరికైనా మనస్సు ఆనందమయ మవుతుంది. హాసము చిగురిస్తుంది. ఓ చల్లని దీవెనో.. చెంపలపై తీయని ముద్దో పెట్టక మానరు ఎవరైనా 'పాపం, పుణ్యం, ప్రపంచమార్గం, కష్టం, సౌఖ్యశ్లేషార్థాలూ ఏమీ ఎరుగని' పువ్వుల్లాంటి వాళ్లను చూస్తూ చూస్తూ ఎలా చిదిమేయబుద్ధి అవుతోంది వాళ్లకు? అన్నన్ని బాంబులను, మిస్సయిల్లను విచక్షణారహితంగా, ఆ ముక్కుపచ్చలారని పిల్లలపైన విసిరి రక్తపుటేరులు పారించడం, విధ్వంస మొందించడం ఎంత దారుణమైన విషయం! యుద్ధానికీ ఓ నీతి ఉంటుంది. సాధారణ


# బ్లాక్ అవుట్ ఫిట్‌లో సంయుక్త : గ్లామర్, గ్రేస్‌కి న్యూ డెఫినిషన్!





సౌత్ ఇండస్ట్రీలో తన ప్రత్యేకతను చాటుకుంటూ వరుస విజయాలతో దూసుకెళ్తున్న నటి సంయుక్త మీనన్, ఇటీవల సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. బ్లాక్ స్టైలిష్ అవుట్‌ఫిట్‌లో, స్టన్నింగ్ లుక్‌తో ఆమె ఇచ్చిన ఫోజులు అభిమానుల మనసును దోచుకుంటున్నాయి. సమకాలీన ఫ్యాషన్‌కి సరికొత్త నిర్వచనం ఇస్తూ సంయుక్త ఈ సారి కూడా తన ప్రత్యేకతను మరోసారి నిరూపించింది. ఆమె ధరించిన బ్లాక్ టాప్, స్కర్ట్ లుక్ హుందాగా, క్లాసీగా కనిపిస్తుంది. ఈ ఫోటో షూట్‌లో ఫ్యాషన్ స్టైలిస్ట్ శ్రుతి మంజరి ఆధ్వర్యంలో ఈ లుక్ డిజైన్ చేయబడింది. ఆమె వేసిన డిజైనర్ అవుట్‌ఫిట్‌లో సంయుక్త మోడ్రన్ ఫ్యాషన్ ట్రెండ్‌ను ప్రతిబింబిస్తుంది. అంతేకాకుండా, ఫోటోగ్రాఫర్ ఇషాన్ నిఖిల్ గిరి ఈ ఫోటోలను తన ప్రత్యేకమైన టెక్నిక్‌తో అందంగా క్యాప్చర్ చేశారు. ఫోటోలో బ్లాక్ కలర్ మోడ్రన్ టాప్, స్టైలిష్ స్కర్ట్‌తో పాటు మెరిసే బ్రేస్లెట్, సింపుల్ బ్లాక్ బ్లేజర్‌తో సెన్సేషన్ క్రియేట్ చేస్తూ కనిపిస్తుంది సంయుక్త. ఈ ఫోటోలు పోస్ట్ చేసిన వెంటనే నెటిజన్లు, అభిమానులు సంయుక్తకు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. సాంప్రదాయ లుక్‌లో మాత్రమే కాకుండా, మోడ్రన్ స్టైల్స్‌లో కూడా సంయుక్త చాలా స్టన్నింగ్‌గా కనిపిస్తుందని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. ఇక కెరీర్ పరంగా చూసుకుంటే, సంయుక్త ప్రస్తుతంపెద్ద సినిమాలతో బిజీగా ఉంది. నిఖిల్ సరసన 'స్వయంభూ' చి పలు త్రంలో నటిస్తుండగా, మలయాళంలో మోహన్‌లాల్ సరసన 'రామ్' సినిమాలో కీలక పాత్ర పోషిస్తోంది. అలాగే, బాలీవుడ్‌లో 'మహారాగ్ని' సినిమాతో కూడా సంయుక్త ఎంట్రీ ఇవ్వబోతుండటం విశేషం.


# ఒక్క క్షణం మతి పోగొట్టిన నటవారసురాలు





సారా అలీఖాన్ - అందం.. ప్రతిభ.. అణకువ.. ఇలా ఏ కోణంలో చూసినా ది బెస్ట్ ఇన్ బాలీవుడ్. మామ్ అమృతను పోలి ఉండే సారా, పాపా సైఫ్ సలహాతో చిత్రసీమలో ఒక్కో మెట్టు ఎక్కుతూ స్టార్ డమ్ అందుకునే దిశగా సాగుతోంది. ఇప్పటికే తాను నటించిన సినిమాలతో నటిగా పేరు తెచ్చుకుంది. మరోవైపు ఫ్యాషన్ అండ్ ట్రెండ్స్ లోను ట్రెండ్ సెట్టర్ గా మారుతోంది. నిరంతరం సామాజిక మాధ్యమాల్లో సారా అలీఖాన్ ఫోటోషూట్లు వైరల్ అవుతూనే ఉన్నాయి. తాజాగా అద్భుతమైన అబుజానీ సందీప్ కోస్లా డిజైనర్ గౌనులో సారా కనిపించింది. గోల్డెన్ గౌను కాంబినేషన్ యాక్సెసరీస్‌లో రెట్రో గ్లామర్‌ను వెదజల్లుతూ కనిపించింది సారా. వెండి ఒత్తులతో మిరుమిట్లు గొలిపేలా అందంగా అలంకరించిన ఆకర్షణీయమైన గోల్డెన్ గౌనులో అద్భుతమైన రూపంతో సారా అభిమానులను థ్రిల్ చేసింది. సారా ధగధగా మెరిసే వెండి డిజైన్లతో అలంకరించిన స్లీవ్‌లెస్ గోల్డెన్ గౌనులో ఓపెన్ హిప్ ..థై స్లిట్ లుక్ తో గుబులు రేపింది. బాహ్య అంతరిక్షంలో నాట్ అవుట్ ఆఫ్ ప్లేస్ అని దీనికి క్యాప్షన్ ఇచ్చింది. సారా ఈ కొత్త లుక్ లో హెడ్ టర్నర్ గా నిలిచింది. ఇన్‌స్టాగ్రామ్‌లో 45.8 మిలియన్ల మంది అనుచరులకు ఇది స్పెషల్ ట్రీట్ గా మారింది. సైఫ్ అలీ ఖాన్ - అమృతా సింగ్ ల కుమార్తె సారా అలీఖాన్. కానీ ఆమె తల్లిదండ్రులు 2004లో విడిపోయారు. తనకు ఇబ్రహీం అనే తమ్ముడు ఉన్నాడు. సారా 2018లో దివంగత నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్‌తో కలిసి అభిషేక్ కపూర్ రొమాంటిక్ ఇంటర్-ఫెయిత్ లవ్ స్టోరీ %-%కేదార్‌నాథ్%-%లో నటించింది. ఆ తర్వాత రోహిత్ శెట్టి దర్శకత్వం వహించిన యాక్షన్ చిత్రం %-%సింబా%-%లో నటించింది. రోహిత్ శెట్టి పిక్చర్స్, రిలయన్స్ ఎంటర్‌టైన్‌మెంట్, ధర్మ ప్రొడక్షన్స్ ఈ సినిమాని నిర్మించాయి. ఈ చిత్రంలో రణ్‌వీర్ సింగ్, సోనూ సూద్ కీలక పాత్రలు పోషించగా, అజయ్ దేవగణ్ తన %-%సింగం%-% పాత్రతో అతిథిగా కనిపిస్తాడు. లవ్ ఆజ్ కల్, కూలీ నంబర్ 1, అత్రంగి రే, గ్యాస్‌లైట్, జరా హాట్కే జరా బచ్కే, మర్డర్ ముబారక్ వంటి సినిమాల్లో కూడా భాగమైంది. 1942లో భారతదేశ స్వాతంత్ర్య పోరాటం చుట్టూ తిరిగే చారిత్రాత్మక జీవితచరిత్ర చిత్రం %-%ఏ వతన్ మేరే వతన్%-%లో సారా చివరిసారిగా ఉషా మెహతాగా కనిపించింది. దీనిని కన్నన్ అయ్యర్ రచించి దర్శకత్వం వహించారు. కరణ్ జోహార్ నిర్మించారు, ఇందులో ఇమ్రాన్ హష్మి, అలెక్స్ ఓ నెల్ కూడా నటించారు. ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రసారం అవుతోంది. సారా నటించిన %-%మెట్రో... ఇన్ డినో%-, -%స్కై ఫోర్స్%-, -%ఈగిల్%-% విడుదలకు రావాల్సి ఉంది.

# మృణాల్ అల్ట్రా గ్లామర్.. ఆ డ్రెస్సుకే అందం వచ్చింది








సీతారామం మూవీతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన అందాల భామ మృణాల్ ఠాకూర్, ఈ బ్యూటీ మొదటి చిత్రంతోనే తన అందం, అభినయంతో ఆడియన్స్‌ని ఆకట్టుకుంది. తెలుగు ప్రేక్షకులు ఈ సినిమా తర్వాత మృణాల్ ఠాకూర్‌కు అభిమానులుగా మారారు. ఇటీవల, హాయ్ నాన్న సినిమాతో మరోసారి అద్భుతమైన పెర్ఫార్మెన్స్ చూపించి, రెండో బ్లాక్‌బస్టర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది. అయితే ఆ తరువాత వచ్చిన ఫ్యామిలీ స్టార్ మాత్రం డిజాస్టర్ అయ్యింది. ఇక టాలీవుడ్‌లో ఎక్కువగా మృణాల్‌ని పెర్ఫార్మెన్స్ పరంగా ట్రెడిషన్ అమ్మాయిలా బేస్డ్ క్యారెక్టర్స్‌లో చూస్తున్నాం. కానీ, రియల్ లైఫ్‌లో ఆమె పూర్తి భిన్నంగా ఉంటుంది. మృణాల్ ఠాకూర్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలో అయ్యేవారికి ఆమె అల్ట్రా మోడ్రన్ లుక్‌తో కనిపిస్తుందనే విషయం తెలిసిందే. బాలీవుడ్‌లో కూడా ఆమె ఎక్కువగా బోల్డ్ పాత్రల్లో కనిపిస్తుంది. అలాగే కంటెంట్ బేస్డ్ కథలు బాలీవుడ్‌లో మృణాల్‌కి మంచి గుర్తింపును తీసుకొచ్చాయి. ప్రస్తుతం ఆమె చేతిలో పూజా మేరీ జాన్ అనే సినిమా ఉంది. దీనితో పాటు, తెలుగులో కూడా కొన్ని ప్రాజెక్ట్స్ చర్చల దశలో ఉన్నాయని సమాచారం. కోలీవుడ్ ఎంట్రీ కూడా దాదాపు ఖాయమని వినిపిస్తోంది. మృణాల్‌ఠాకూర్ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. రెగ్యులర్‌గా గ్లామర్ ఫోటోషూట్స్‌ని ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ ఉంటుంది. ఫ్యాషన్ ఈవెంట్స్‌లో మోడ్రన్ అవుట్‌ఫిట్‌లతో మృణాల్ సందడి చేస్తోంది. ఈ ఫోటోలు నిత్యం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటాయి. ట్రెడిషనల్, క్యాజువల్ అవుట్‌ఫిట్స్ మృణాల్ ఠాకూర్ అందానికి పర్ఫెక్ట్‌గా సూట్ అవుతాయనే కామెంట్స్ వస్తున్నాయి. తాజాగా, మృణాల్ ఠాకూర్ ఐఫా ఈవెంట్ లో ఎల్లో కలర్ డ్రెస్ లో కనిపించింది. ఆమె షేర్ చేసిన ఫోటోలు ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అయ్యాయి. ఈ అవుట్‌ఫిట్‌లో ఆమె నవ్వుతో అందంగా కనిపిస్తోంది. చెవులకు మ్యాచింగ్ బుట్టలు ధరించి, గ్లామర్ కు నిలువెత్తు రూపంలా మృణాల్ ఠాకూర్ చూపరులను ఆకట్టుకుంటోంది.

# అందాల రాక్షసి బికినీ షో



నార్త్ లో బుల్లి తెర ప్రేక్షకులను మెప్పించిన ముద్దుగుమ్మ మౌని రాయ్. సుదీర్ఘ కాలం పాటు టీవీ సిరీస్ లు, షో లు చేయడం ద్వారా హీరోయిన్ రేంజ్ గుర్తింపును సొంతం చేసుకున్న మౌనీ రాయ్ ఈ మధ్య కాలంలో చాలా తక్కువ సమయంలోనే బాలీవుడ్ లో మోస్ట్ పాపులారిటీని సొంతం చేసుకుంది. హీరోయిన్ గానే కాకుండా కీలక పాత్రల్లో నటిస్తూ, విలన్ వేషాలు వేస్తూ కన్నులు విందు చేస్తుంది. ఆ మధ్య బ్రహ్మోత్సవం సినిమాలో రాక్షసి పాత్రలో నటించి విలనిజంతో మెప్పించి అందాల రాక్షసి అంటూ పేరు దక్కించుకున్న మౌని రాయ్ సోషల్ మీడియాలో రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా సముద్ర అందాలను చూపిస్తూ, బికినీలో తన అందాన్ని చూపించడం ద్వారా వైరల్ అయింది. ఈమె వీడియో షేర్ చేయడం తో పాటు, అందులో బికినీతో ఫోటోలకు ఫోజ్ ఇవ్వడం వల్ల అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ స్థాయిలో అందాల ఆరబోత చేసిన ఈ అమ్మడికి అంతా కూడా ఫిదా అవుతున్నారు. ఈ స్థాయి అందంగా ఉన్న మౌనీ రాయ్ ని ఇన్నాళ్లు బాలీవుడ్ మిస్ అయిందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటే, ఇప్పటికి అయినా వరుసగా సినిమా ఆఫర్లు వస్తే బాగుంటుంది అనే అభిప్రాయంను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. నెట్టింట అందుకు సంబంధించిన స్టిల్స్ వైరల్ అవుతున్నాయి. మౌనిరాయ్ ఈమధ్య కాలంలో వరుసగా మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ మూడు సినిమాలతోనూ మెప్పించింది. వచ్చే ఏడాదిలోనూ ఈమె నటిస్తున్న రెండు మూడు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇదే సమయంలో మరికొన్ని సినిమాలకు సైతం మౌని రాయ్ సైన్ చేసిందని తెలుస్తోంది. ఈ స్థాయిలో వరుసగా సినిమాలు చేస్తున్న మౌని రాయ్ తాజాగా బికినీ అందాలతో మతి పోగొట్టింది. ఇంతటి అందం కేవలం మౌని రాయ్ కే సాధ్యం అన్నట్లుగా ఆమె ఫ్యాన్స్ తెగ కామెంట్స్ చేస్తున్నారు. మౌని రాయ్ నాలుగు పదుల వయసుకు చేరువ అయినా పాతికేళ్ల పడుచు అమ్మాయి అన్నట్లుగానే అందంగా ఉందంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో రెగ్యుతాజాగా మరోసారి పాతికేళ్ల పడుచు అమ్మాయిలను లర్ గా ఈమె అందాల ఆరబోత ఫోటోలు వైరల్ అవుతూనే ఉయిల..ను లర్ గా ఈమె అందాల ఆరబోత ఫోటోలు వైరల్ అవుతూనే న్నాయి. సైతం పక్కకు నెట్టే విధంగా చాలా అందంగా బికినీ లో ఫోజ్ ఇచ్చింది. పదేళ్లుగా ఇండస్ట్రీలో ఈమెకు సరైన ఆఫర్లు రాక పోవడం విడ్డూరంగా ఉందని కొందరు కామెంట్స్ చేస్తే మరికొందరు మాత్రం ఇకపై అయినా ఈమెకు మంచి ఆఫర్లు వస్తాయేమో చూడాలని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.